అమృతాంజనీవారి
శ్యామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

3195794

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 266 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 30-12-1957 Reg No M 1118 4 పుటలు 7 నయాపైసలు

మురికిపేటల బాగుసేతకు కేంద్ర సహాయం అందరికీ లభించాలి

రాష్ట్రప్రభుత్వం సిఫార్సుచేయాలని పురపాలక అధ్యక్షుల తీర్మానం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 29 కొన్ని ప్రత్యేక నగరాలలో మురికిపేటలను బాగుచేసేందుకు సంకల్పించిన ధన సహాయ పథకాన్ని అన్ని పురపాలక సంఘ ప్రాంతాలకూ వర్తింపచేయవలసినదిగా భారత ప్రభుత్వానికి ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి విజ్ఞప్తిచేసింది. ఈ కోరికను నెరవేర్చవలసిన అవసరాన్ని భారత ప్రభుత్వానికి నచ్చచెప్పవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు

ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి కార్యవర్గం నిన్నటి సమావేశానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. హైదరాబాదు, సికిందరాబాదు నగరపాలక సంఘాల అధ్యక్షులు శ్రీయుతులు వి. కిషన్‌లాల్, అన్నం విశ్వనాథరావుగారలూ, స్థానిక పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. రాఘవరెడ్డి, స్థానిక పరిపాలనాశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ మిర్జా మొహమ్మదీ అలీ మొదలైనవారు సమావేశానికి వచ్చారు

ఆదోని, ఏలూరు, అనంతపురం, తిరుపతి, బందరు, కడప, పెద్దాపురం పురపాలకసంఘాల అధ్యక్షులు మండలి కార్యవర్గంలో పర్యటన

మురికిపేటలను బాగుచేయించే పథకంలో మూడు లక్షలూ అంతకు మించిన జనాభాగల పురపాలకసంఘాలకు ఆయా ఖర్చులో సాలుగోడంతు ఖర్చును ఇవ్వడానికి భారతప్రభుత్వం అంగీకరించినట్టి కొత్తగా ఖర్చులో పగంఖర్చును అప్పుగా ఆ యా పురపాలక సంఘాలకు భారత ప్రభుత్వం ఇస్తుంది మిగతా సాలుగో వంతు ఖర్చును ఆ యా పురపాలక సంఘాలూ, రాష్ట్ర ప్రభుత్వమూ సమకూర్చవలె

పథకాలలో మురికిపేటలను బాగుచేయించేందుకు ఆయా ఖర్చు తాలూకా రాష్ట్ర ప్రభుత్వానికి ఇదివరకు భారతప్రభుత్వం ఇచ్చేది, ఇటీవల ఆ పద్ధతిని మార్చి మూడులక్షల కంటే ఎక్కువ జనాభాగల పట్టణాలలో మురికిపేటలను బాగు చేయించ

(4 వ పుట చూడుడు)

ఆర్ కె. సిద్ధామృతి

బొంబాయి, డిసెంబరు 28 కేంద్ర కేటాయింగశాఖ మాజీ సహాయమంత్రి శ్రీ ఆర్ కె సిద్ధా పార్టీ జనరల్ అనుమతి వర్సింగ్ హోంలో నేటిరాత్రి మరణించారు. ఈయన వయస్సు 75 సంవత్సరాలు. భార్య, ఏడుగురుబిడ్డలు పున్నారు. భారతీయ జ్యాంగసభలోనూ, పెంబ్లీ, పార్లమెంటులోనూ ఈయన సభ్యుడు

1958 లో దేశంలో 3 మందుల ఫ్యాక్టరీలు

మనూభాయ్ షా ప్రకటన: ప్రభుత్వరంగంలో స్థాపన

బొంబాయి, డిసెంబరు 28: వచ్చే సంవత్సరం దేశంలో 8 పెద్ద ఓషధ కర్మాగారాలను ప్రభుత్వం, ప్రభుత్వ రంగంలో స్థాపిస్తుందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా 10వ భారతీయ ఫార్మస్యూటికల్ మహాసభను ప్రారంభిస్తూ ఇలా డిక్లేరు చేశారు

శ్రీ షా ఈ సభలో మాట్లాడుతూ, ఈ కర్మాగారాల నిర్మాణానికి అన్ని ప్రయత్నాలు తూర్పి అయినాయని చెప్పారు. ఆ కర్మాగారాలు ఇవి: (1) ఓషధి, రసాయన పరిశ్రమలకు కావలసిన సామానులను తయారు చేసేందుకు ఒక కర్మాగారం (2) మిశ్రమ ఓషధులను తయారుచేయడానికి ఒక కర్మాగారం (3) క్రిమి సంహారకాలను (ఎంటి - బయటిక్స్) మూలకృత్తులను, జంతుజనిత కృత్రిమ హార్మోనులను తయారు చేయడానికి ఇంకో కర్మాగారం ఇవిగాక వ్యష్టిపరిశ్రమల రంగంలో కూడా కొన్ని కర్మాగారాలు లేస్తాయని ఆయన అన్నారు.

ఈ మందుల తయారు విషయంలో ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ ఆయన ఇలా అన్నారు: "ప్రభుత్వం మచేతన రసాయన శాస్త్రాన్ని (ఆర్గానిక్ కెమిస్ట్రీ) నిశ్చేతన రసాయన శాస్త్రాన్ని (అకార్బనిక్ కెమిస్ట్రీ) ప్రతిపదిక మచేతన రసాయన శాస్త్రాన్ని పురస్కరించుకుని పరిశ్రమలను నిర్మించ దలచుకుంది ఓషధ పరిశ్రమలకు కావలసిన మూలద్రవ్యాలను సృష్టించే పరిశ్రమలను పెంపొందించ దలచుకుంది మూల ఓషధులు, మిశ్రమ ఓషధులు, ప్రధాన రసాయనములు దేశములోనే తయారయ్యేట్లు చూడదలచుకుంది ఈ కృషిలో విశేషసహాయం లభిస్తే, గ్రహించదలచుకుంది ఈ పరిశ్రమల అభివృద్ధికి దేశంలో ప్రస్తుతం వున్న సౌకర్యతలను, అంగబలాన్ని ఉపయోగించి నిశ్చయించుకుంది వీటలో ప్రధానమైన ఓషధుల సన్నింటిని ఉత్పత్తిచేసే భారం ప్రభుత్వము వహిస్తుంది మూలకృత్తులు క్రిమి సంహారకాలు జంతుజనితాలు, సల్ఫామందులు మొదలైన వాటిని తయారు చేయడంలో ప్రభుత్వమూ, వ్యాపారులు కలిసి పని చేయవలసి వుంటుంది మందులన్నీ ప్రమాణాల ప్రకారం తయారుకావలసి వుంది. పెద్ద ఎత్తున వీటిని ఉత్పత్తిచేస్తూ ధరలు తగ్గేట్లుగూడా చూడవలసివుంది ఈ కృషిలో అంతా ప్రభుత్వంతో సహకరించవలసి వుంది

జనవరి 11 న కైరోకు సుకర్నో ప్రయాణం

కైరో, డిసెంబరు 28 ఇండోనేషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, జనవరి 11 న యిక్కడికి వస్తారని తెలుస్తున్నది వీరు తూర్పిజిల్లలో వారం రోజులుంటారు

సైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై యిక్కడికి రావటానికి ముందే, శ్రీ సుకర్నో వస్తారనుకుంటున్నారు

భారత్‌లో జెకోస్లవేకియా ప్రదానిపర్యటన

ప్రేగ్ డిసెంబరు 28: వచ్చే నెలలో జెకోస్లవేకియా ప్రధాని శ్రీ విలియం సిరూకీ భారతదేశానికి వస్తారని జెకోస్లవాక్ రేడియో ప్రకటించింది

సింహళం వరదల్లో 200 మంది మృతి

భారత విమానాలచే సహాయచర్యల ప్రారంభం

కొలంబో, డిశంబరు 28 శ్రీ లంక వరదల్లో 200 మంది దాకా మరణించి ఉంటారనీ, 3 లక్షల పైచిలుకు నిరాశ్రయులైనారనీ భావిస్తున్నారు ఈ వార్తలను అధికారులు ధృవపరచటంలేదు భారత ప్రభుత్వం పంపిన విమానాలు సహాయచర్యలు ప్రారంభించాయి

తూర్పు రాష్ట్రంలో వాతావరణం కొంత మెరుగుగా వున్నప్పటికీ, ఆ యా వ్యక్తిగతంలోనుకొలంబోలోను వరదలు ఇంకా అధికం అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి

భారత వైమానికదళం పంపిన యూడు డకోటాలు, రెండు హెలికాప్టర్లు శ్రీలంక విమానాలతో కలిసి వరదల్లో చిక్కుబడ్డ ప్రజలకు, ఆహారం, మందులు, తదితర వస్తువులను సరఫరా చేస్తున్నాయి అమెరికా, పెద్దర్లాండ్స్ జపాన్ దేశాలనుంచి, పిండి, మందులు తదితర సరఫరాలు అందాయి వరద బాధితులు పునరావాసానికి సింగపూర్ ప్రభుత్వం, పదివేల మలయా డాలర్లు సహాయం చేస్తామని ప్రకటించింది

భారత రెడ్‌క్రాస్ సంఘం, పెన్సిలిన్ స్ట్రెప్టోమైసిన్, తదితర మందులను పంపించింది

శ్రీరాములునాయుడు విరాళం

కోయంబత్తూరు, డిశంబర్ 29 పక్షిరాజా స్టుడియోల అధిపతి శ్రీ యస్ యస్ శ్రీరాములునాయుడు శ్రీలంక వరదబాధితుల సహాయార్థం, రు 25 వేలను ప్రధాని శ్రీ బండారునాయకేకు పంపించారు.

బాడ్మింటన్ పోటీ ఫైనల్స్

ఆంధ్ర, హైదరాబాదులు మధ్య జరిగే అవకాశం

మద్రాసు, డిసెంబరు 29 ఈ రోజు ఉదయం జరిగిన జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలో ఇంతవరకూ పరాజయం ఎరగని ఆంధ్రను కేరళజట్టు మొదటి రెండు ఆటలలోనూ 29-28 29 27 పాయింట్లతో ఓడించింది ఇది ప్రేక్షకులకందరికీ ఆశ్చర్యం కలుగచేసింది

మద్రాసుజట్టును 1 2 ఆటలలో హైదరాబాదుజట్టు ఓడించింది ఇంతవరకూ ఆడిన ఏడు ఆటలలో మూ హైదరాబాదు ఆరుఆటలు గెలిచింది ఆంధ్రజట్టు ఈ రోజు సాయంకాలం ఇండియన్ రైల్వేస్‌తో ఆడుతుంది ఈ ఆటలో ఆంధ్ర నెగుతుందనే ఆశ కొంటున్నారు ఈ ఆటలో ఆ విధంగా ఆంధ్ర నెగ్గితే, రేపుఉదయం జరిగే ఫైనల్స్ ఆంధ్ర, హైదరాబాదులమధ్య జరుగుతుంది

నిన్నటి ఆటలలో హైదరాబాదును 29-19 29 9 పాయింట్లతో మద్రాసు జట్టు ఓడించింది

వీళ్లు లేక శ్రద్ధలేక చదువులు సరిగా చెప్పడంలేదు

'యథేచ్ఛగా మార్పులు చేయరాదు'- దేశముఖ్

మద్రాసు, డిసెంబరు 29 'ఉపాధ్యాయులు అనేకులు విద్యార్థులకు ఏవిధమైన ఉత్సాహమూ కలిపించలేక పోతున్నారు — ఆదర్శం చూపలేకపోతున్నారు — సత్సంబంధాలు నెలకొల్పుకొనలేకపోతున్నారు - వృత్తిలో శ్రద్ధ నిజాయితీ లోపించడం దీనికి ఒక కారణం అదిగాక ప్రోత్సాహాన్ని కలిపించే అవసర వసతులు లేకపోవడమూ ఒక కారణం'— అని శ్రీ చింతామణి దేశముఖ్ నిన్న అఖిలభారత విద్యావేత్తల మహాసభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు

విద్యా విభాగంలోగానీ, విద్యా అభివృద్ధి పథకాలలోగానీ యథేచ్ఛగా మార్పులు చేయరాదని హెచ్చరిస్తూ, శ్రీ దేశముఖ్, పంచవర్ష ప్రణాళికలో శేటాయింపులను తగ్గించడమే విరమించుకుని పాఠశాలలకు పెట్టుకొన రాదన్నారు ముఖ్యమంత్రులైన ఉపాధ్యాయుల కావలసినంత మంది తయారు కావడం లేదనీ, ఈ పరిస్థితుల్లో ప్రాథమిక విద్యా ప్రచారం కోరిట అనేక పాఠశాలల పద్ధతులను మార్పు చేయడం విచారకరంగా ఉన్నదన్నారు.

"కేంద్ర ప్రభుత్వ సహాయం అంతా ఉంచి ఉన్న పాఠశాలలను అమాంతం ప్రాథమిక పాఠశాలలుగా మార్చి వేస్తున్నారు ఇటీవల ఎన్నికలకుముందు కళాశాలలను మూసి ఉమ్మడిగా ఒక విశ్వవిద్యాలయానికి అనుబంధించారు. ఉన్నవిధులను ముందుగా పద్ధతులను సంస్థనూ పటిష్టం చేసుకోవడానికి వాడుకోవాలి మన దేశంలో ఇన్ని వెలవులను అనుభవించుతూ ఉండడం కూడని పని అవసర హానికరం, పాఠశాలలను మరుమార్పులు చేయడం ముందుకు పోగడం విద్యుక్త ధర్మం" అని శ్రీ దేశముఖ్ అన్నారు

పథకం ప్రారంభిస్తూ శ్రీ వి రాజమన్నారు, బాలబాలికల అభ్యుదయానికి తగిన విద్య అవసరమనీ, వారిని యంత్రాల కిందకు మార్చే ఉదుపులు కూడదనీ అన్నారు

నాల్గవశ్రేణి సిబ్బందికి హిందీలో ఉత్తర్వులు

న్యూఢిల్లీ, డిశంబరు 28: కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ఉద్దేశించిన ఆఫీసు ఉత్తరువులను, యిప్పుడు హిందీలో సూచా తయారుచేశారు

అస్సాంనూతనమంత్రివర్గం

షిల్లాంగ్, డిశంబరు 28: శ్రీ బిమోలాప్రసాద్ చలిహా ముఖ్యమంత్రిగా అస్సాం క్రొత్త మంత్రివర్గం నేడు ప్రమాణ స్వీకారం చేసింది శ్రీయుతులు హాదేశ్వరదాస్, మెయిరుల్ హాక్ ఛౌదురీ రూప్‌నాథ్ బ్రహ్మ, మహేంద్రనాథ్ హజరికాలచే క్రొత్తమంత్రులు. శ్రీ సుప్రద్దీన్ అహమ్మద్ పదవీ స్వీకారం లో పదవీ స్వీకారం చేయవచ్చును కొండవారి జాయతులతో శ్రీ నెహ్రూ మంత్రిదంపులు జరిపిన అనంతరం, ఆ తెగకు చెందినవారి కొకరిని మంత్రిగా నియమిస్తారు.

కమ్యూనిస్టు దేశాలనుండి ఆయుధాల కొనుగోలు

అమెరికా మౌనమే కారణం: ఇండోనీసియా ప్రకటన

జకర్తా, డిశంబరు 28 ఆయుధాల సరఫరా విషయంలో అమెరికానుండి ఇంతవరకూతమవిజ్ఞప్తికి సరియైన సమాధానం ఏమీ రాలేదనీ, అందువల్ల ఆయుధాలను సరఫరా చేయవలసిందని కమ్యూనిస్టు దేశాలను కోరామనీ ఇండోనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబంద్రియో తెలిపారు.

అమెరికాతోపాటు స్విట్జర్లాండ్, స్వీడన్, ఫ్రాన్స్, ఇటలీలతోను, యుగోస్లావియా, జెకోస్లావేకియా, పోలండ్ వంటి కమ్యూనిస్టు దేశాలతోనూ ఆయుధాల కొనుగోలుకుసంబంధించి తాము సంప్రదింపులు జరిపామన్నారు తూర్పు యూరప్ రాజ్యాల ప్రభుత్వాలలో ఆయుధాల సరఫరా విషయమై సంప్రదింపులు జరిపేందుకు సైనికాధికారులు బృందాలను పంపుతుందనిమాత్రం ఆయన తెలిపారు.

తమ కోరికను పరిశీలించకపోతే, ఆయుధాలకోసం ఇతరదేశాలవైపు చూడవలసి వస్తుందన్నారు అమెరికా ఇండోనీషియా మాజీ ప్రధాని శ్రీ అలీ శాస్త్రిబు తో రూపొందించిన ఆయుధాల కోరారనీ ఇందువల్ల ఇదేమీ క్రొత్త కోరికకాదనీ, ఈ విషయం అమెరికాకు 'చాలా చిక్కుప్రశ్నగా' కనిపిస్తోందనీ ఆయన అన్నారు.

అమెరికానుండి కొనవలసిన ఆయుధాల బిలువను చెప్పడానికి ఆయన నిరాకరించారు. ఆ కాలం ఇండోనీషియాకు ఎంత బిలువగల ఆయుధాలు కావాలో మాకూ ఆయన చెప్పలేదు. పెద్దాల సాధారణ అవసరాలను తీర్చేందుకు మాత్రమే కాదూ ఆయుధాలను కోరామన్నారు

ప్రధాని శ్రీ సూకర్నోతోనూ

తూర్పు పాకిస్తాన్‌లో

సమిష్టి నియోజకవర్గాలపై ఎన్నికలు జరిగితే..

లాహోర్, డిశంబరు 28 సమిష్టి నియోజకవర్గాలపై ఎన్నికలు జరిగితే, తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులు, తోటి ముస్లింల సహకారంతో, భారత అనుకూల ప్రభుత్వాన్ని ఏర్పాటు కావించుటకు అనుకూలత ఉన్నదని, జమాయత్-ఎ-ఇస్లామీ చేసిన అభిప్రాయంలో ఒక అధికారి మతసంబంధ ఒక కరపత్రాన్ని అచ్చు వేసింది.

కరాచీ విధానసంబంధ ముస్లిం స్త్రీలు ఎన్నికల్లో ఎక్కువగా పాల్గొనక పోతే మంచిదని, హిందూ స్త్రీలు హిందూ పోలింగ్ లో పాల్గొంటారని లీగు నాయకులు వ్యక్తం చేశారు.

1958 సం॥ జనవరి 1 వ తేది

మూర్కొత్త యేడాది నైపుణ్య యేడాదిగా పాటింపు

జిల్లాపరిషత్ కార్యాలయములో, పేంచేసియున్న శ్రీ గోపాలకృష్ణపరమాత్మ ద్వారదర్శనము చేసికొని, తీర్థప్రసాదములు స్వీకరించిన ప్రారంభ. ఆరోజు శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతములు జరుగును. ద్వారదర్శనము అందిన వెంటనే శ్రీవారి ఉత్సవం జరుగును. కర్మకర్త,

వేదుల సుబ్బారావు

జాన్సన్ అండ్ జాన్సన్ వారి ఆయింట్మెంట్ మరియు పౌడర్ వాడండి

Girson Knitting Works, Ludhiana (206)

ఉచితము

కాశ్మీర్ శాలువ పెద్దవైనది రూ 5/-

మీకు నచ్చిన రంగులలో పొడవు-కడపాలు ఖర్చులు రు 1 50 రెండు శాలువలకు అర్డరు పంపిన వెంటనే పంపుతాము. కడపాలు ఉచితము

MODERN SHAWL HOUSE (D. A. P.) Kamla Market New Delhi.

స్కేల్ బాలికోన్నత పాఠశాల, కాకినాడ

పూర్తి యోగ్యతలు గల ఒక హైయ్యర్ గ్రేడ్ ఫీమేల్ టీచింగ్ ఇన్‌స్ట్రక్టర్ (తెలుగు తెలిసిన స్త్రీ) వెంటనే ఉద్యోగములో చేరుటకు కోరబడినది లోకల్ బోర్డు స్కూలులో జీతము, కరువు అలవెన్సు రేటు ప్రకారం కలుపుకొని రూ॥ 80 వేంద్ర రక్షణాలయంలో ఫ్రీ పెడుతారు. ఈ రక్షణాలయంలకు అనుబంధంగా పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు నెలకొల్పుతారు ఈ పథకానికి, పై 30 కోట్లలో రు. 10½ కోట్లు ప్రత్యేకించారు ఈ పథకానికి త్వరితగతిలో కార్యరూపం యిస్తున్నారు

ఆంధ్రలో 20 అనాథాలయాలు

"ఆంధ్రప్రదేశ్‌లోని 20జిల్లాలలో 20 అనాథాలయాలు, కేంద్ర రక్షణాలయాలూ ఏర్పాటు చేస్తారు మొదటి కేంద్ర రక్షణాలయం ఈ మధ్యనే రాజమహేంద్రవరంలో నెలకొల్పారు

దానికి సంవత్సరానికి రు 7లక్షలు ఖర్చు అవుతుందని అంచనా ఈ రక్షణాలయంలో అనాథ స్త్రీలు, తల్లితండ్రులు లేని పిల్లలూ మరియు వారికి ఆశ్రయం, ఉచిత భోజనం, వసతి, శిక్షణ యిస్తారు" "కాకినాడ కేంద్రరక్షణాలయం గుంటూరులో కొలది రోజులలో ప్రారంభిస్తారు దానిలో బాలురక్షణలు, బార్ స్టలు పాఠశాలలు, పరిశోధన పాఠశాలలు మొదలైనవాని నుండి విడుదలైన బాలురు మొదలైనవారికి ఆశ్రయం శిక్షణ ఏర్పాటు చేస్తారు మూడవది జనవరి మొదటివారంలో హైదరాబాదులో ఏర్పాటు చేస్తారు ఇందు వ్యభిచార గృహాలనుండి రక్షింపబడిన స్త్రీలకు వసతి కల్పిస్తారు"

"ఈ ప్రణాళిక క్రింద తలపెట్టిన రెండవ పథకం, దేశంలో అన్ని ప్రాంతాలలో సాంఘిక సహాయ కేంద్రాల (ప్రొబేషనులు) ఏర్పాటు ఈ కేంద్రాల అధ్వర్యంక్రింద చుట్టుప్రక్క గ్రామాలలో స్త్రీలు, పిల్లలూ, వారి సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగుతాయి నవదేశంలో యిప్పటికి 500 కేంద్రాలు ఏర్పాటు చేశారు 8 వేల గ్రామాలలో ఈ కార్యక్రమాల అమలు జరుగుతున్నాయి పశ్చిమ గోదావరిలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు 15 గ్రామాలలోను, 50 మంది చేతనమీద నియమితులైనారు.

ఆంధ్రప్రదేశ్ అంతటిలో ప్రత్యేకంగా నెలకొల్పిన ఈ అనాథాలయం పట్ల పౌరులు శ్రద్ధవహించి ఇది బాగా పనిచేసేటట్లు చూడాలి"

తరువాత ఈ క్రిందివారిని అనాథాలయ నిర్వాహక సంఘంగా నియమించినట్లు ప్రకటించారు

అధ్యక్షురాలు శ్రీమతి టి జ హైదరాబాద్ సభ్యులు జిల్లా కలెక్టర్, మునిసిపల్ స్త్రీ సంక్షేమాధికారి, శ్రీమతులు పీటర్, బాబే వేదపుమారి, గారపాటి హైమవతీదేవి, శ్రీ ఎస్ ప్రకాశారావు శ్రీమతి యండూరు రత్నమ్మ కందుల సమర్పణ చేశారు

ఏలూరులో అనాథ స్త్రీ నిలయం

మహిళా సంక్షేమ కార్యక్రమాలలో ప్రజా సహకారానికి దుర్గాబాయి విజ్ఞప్తి

ఏలూరు, డిసెంబరు 24 కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి తరపున ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా ఏర్పాటుచేసిన అనాథ స్త్రీల నిలయానికి శ్రీమతి టి జ హైదరాబాదు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు

ఆహ్వానసంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి టి జ హైదరాబాదు శ్రీమతి దుర్గాబాయి, శ్రీ చింతామణి దేశముఖ్ లకు సన్మానపత్రాలు సమర్పించారు మహిళాసంఘాలు పూజా, శ్రీమతి దుర్గాబాయిని సన్మానించాయి.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి చిన్న ఘంటమ్మ క్రిష్టారావు శ్రీమతి దుర్గాబాయిని నిలయ ప్రారంభోత్సవం జరపవలసిందిగాను, శ్రీ దేశముఖ్‌ను సంస్థను ఆశీర్వదించవలసిందిగానూ కోరారు

శ్రీ దేశముఖ్ మాట్లాడుతూ, సంఘంలో తమ స్థానం కోల్పోయిన వారిని తిరిగి చరిత్రయైన పౌరులుగా తయారయేందుకు, సాంఘిక సంక్షేమసంస్థలు పెట్టిన కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయవలసిందని కోరారు.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగిస్తూ, నేడు మొదటి, రెండవ పంచవర్ష ప్రణాళికల క్రింద జరుగుతున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

"మొదటి పంచవర్ష ప్రణాళిక క్రింద దేశంలో, అనాథులను, పిల్లలను, స్త్రీలను వివిధరూపాల్లో సేవచేస్తున్న పదుపేల సంస్థలకు కొంత మొత్తం మూడుకోట్ల రూపాయలు అందజేసి ఇవ్వడమైనది

ఆంధ్రలో 258 సంస్థలకు 19½ లక్షలు విశాఖలో ఇవ్వడమైనది శ్రీమతి టి జ హైదరాబాదు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు

ఆహ్వానసంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి టి జ హైదరాబాదు శ్రీమతి దుర్గాబాయి, శ్రీ చింతామణి దేశముఖ్ లకు సన్మానపత్రాలు సమర్పించారు మహిళాసంఘాలు పూజా, శ్రీమతి దుర్గాబాయిని సన్మానించాయి.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి చిన్న ఘంటమ్మ క్రిష్టారావు శ్రీమతి దుర్గాబాయిని నిలయ ప్రారంభోత్సవం జరపవలసిందిగాను, శ్రీ దేశముఖ్‌ను సంస్థను ఆశీర్వదించవలసిందిగానూ కోరారు

శ్రీ దేశముఖ్ మాట్లాడుతూ, సంస్థలో తమ స్థానం కోల్పోయిన వారిని తిరిగి చరిత్రయైన పౌరులుగా తయారయేందుకు, సాంఘిక సంక్షేమసంస్థలు పెట్టిన కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయవలసిందని కోరారు.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగిస్తూ, నేడు మొదటి, రెండవ పంచవర్ష ప్రణాళికల క్రింద జరుగుతున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

"మొదటి పంచవర్ష ప్రణాళిక క్రింద దేశంలోని 800 జిల్లాలలోనూ 800 అనాథాలయాలు స్థాపించేందుకు, ఈ అనాథాలయాలలో చేర్చుకున్నవారికి తగిన వృత్తి విద్య లిచ్చి, మంచిపౌరులుగా తయారుచేసే ఆదర్శాలుగల 80 కేంద్ర రక్షణాలయాలూ స్థాపించుతారు. ఈ రక్షణాలయాలకు అనుబంధంగా పారిశ్రామిక శిక్షణాకేంద్రాలు నెలకొల్పుతారు ఈ పథకానికి, పై 30 కోట్లలో రు. 10½ కోట్లు ప్రత్యేకించారు ఈ పథకానికి త్వరితగతిలో కార్యరూపం యిస్తున్నారు

ప్రతి గ్రామానికి విడిగా ఒక సహకారబ్యాంకు

దేశముఖ్ సలహా

కాకినాడ, డిసెంబరు 24 విద్యావిద్యాలయాల గ్రాంట్ల సంఘ అధ్యక్షులు శ్రీ చింతామణి జ్వారకనాథ్ దేశముఖ్, కేంద్ర సాంఘిక సంక్షేమమండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, తణుకు, నర్సాపురం, భీమవరం కార్యక్రమాలను ముగించుకొని విజయవాడ వెడుతూ దారిలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమమండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎం వి కృష్ణారావు స్వగ్రామం ఉప్పూళ్లలో ఆగారు దేశముఖ్ దంపతులకు ఘనమైన స్వాగతం ఇచ్చారు. బోర్డు హైస్కూలులో సభ జరిగినది పూళ్ల పంచాయితీ, గ్రామీణ సహకారబ్యాంకు, హైస్కూలు పాలక వర్గం స్వాగతపత్రాలు సమర్పించారు

"చుట్టుప్రక్కల గ్రామాలను కలిపి, వాటికి ఒక బ్యాంకును దూర్చాటు చేయుటలేదు ఏ గ్రామానికి ఆ గ్రామానికి గ్రామీణ సహకార బ్యాంకు దూర్చాటుచేయడం జరుగుతుందని" శ్రీ చింతామణి దేశముఖ్ చెప్పారు.

సభికుల తరపున శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌కు వినతిపత్రం సమర్పిస్తూ గ్రంథాలయ భవనానికి సహాయం అర్థించారు. శ్రీమతి దుర్గాబాయి ఈ విషయమై శ్రద్ధవహిస్తానని జవాబు చేశారు

వారి గౌరవార్థం శ్రీ వంకటేశ్వరరావు సత్కారం చేశారు తర్వాత దేశముఖ్ దంపతులు విజయవాడ వెళ్లారు.

నిరుద్యోగ నివారణకు చిన్న పరిశ్రమలు

దేశముఖ్ సలహా

విజయవాడ, డిసెంబరు 24: నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి గ్రామీణ, కుటీర, చిన్నతరం, పరిశ్రమలు చాలావరకు తోడ్పడగలవని క్రింది సూచనలగల కుటుంబాలకు ఒక విధంగా ఆదాయంకూడా ఇవి చేకూర్చుట కొరకు విశ్వవిద్యాలయాల గ్రాంట్లసంఘం అధ్యక్షుడు శ్రీ దేశముఖ్ అగ్గిపెట్టెలఫ్యాక్టరీ నూతన భవనాలకు ప్రారంభంచేస్తూ చెప్పారు కుటుంబ సంక్షేమ సహకార పారిశ్రామికసంఘం అధ్వర్యాన ఈ ఫ్యాక్టరీ ఏర్పాటయినది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ దేశముఖ్, ఇంకా ఇలా అన్నారు

"ద్వితీయ ప్రణాళికా కాలంలో సుమారు 10 లక్షలమందికి అదనంగా ఉపాధి కల్పించాలని ప్రణాళికా సంఘం ఉద్దేశం అయినా నిరుద్యోగ సమస్య తీరదు అయితే ఈ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీవంటి చిన్నతరహా పరిశ్రమలు క్రింది మధ్యతరగతులకు లాభదాయకమైన ఆదాయమార్గం చూపిస్తాయి ఢిల్లీలో తయారు చేసే "సమాజ్ కల్యాణ్" అగ్గిపెట్టెలకు మంచిగిరాకీ వున్నది కుటీరపరిశ్రమలూ ఇవి చాలా మేలైన కానికపని నిర్వహించి అభివృద్ధిగా మేలుకలగ సమకూరుతాయని, ఆంధ్రలో మరో ఐదు నెలకొల్పుతారని శ్రీమతి దుర్గాబాయి తెలియజేశారు

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లాలోను, ముఖ్యంగా ప్రతిపట్టణాలలోను ఇటువంటివి ఏర్పాటయితే స్త్రీలకు చాలా ప్రయోజకరంగా వుంటాయని చెప్పారు

ఈ ఫ్యాక్టరీలో 296 మందివున్నారు ఇందులో 265 మందికి వివిధపనులలోను శిక్షణనిచ్చారు 16 వేల గ్రోసుల అగ్గిపుల్లలు గత 7 నెలలలోను ఉత్పత్తి చేశారు వీటివిలువ సుమారు రు 85 వేలవుంటుంది నెలసరి ఉత్పత్తిమాత్రం 25 గ్రోసులమంచి 200 వరకు పెరిగింది

కస్తూరిబా వసతి గృహానికి ప్రారంభం

నరసాపురం, డిసెంబరు 23: శ్రీమతి కస్తూరిబా వసతి గృహానికి నిన్న శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రారంభం చేశారు కస్తూరిబా చిత్రపటాన్ని శ్రీ చింతామణి దేశముఖ్ ఆవిష్కరించారు. శ్రీమతి దుర్గాబాయి చిత్రపటాన్ని శ్రీ వి. ఎస్ కృష్ణా ఆవిష్కరించారు

పూర్తిగా జాతీయం చేయటం పనికిరాదు

మదనపల్లి సభలో విజ్ఞప్తి

మదనపల్లి, డిసెంబరు 22: పూర్తిగా జాతీయంచేసే పద్ధతి నియంత్రిత్వ విధానానికి దోహదిస్తుందనీ మానవస్వాతంత్ర్యాల ప్రతిపదికపై, పరిమిత యాజమాన్యాలు కొనసాగుతూ ఆర్థిక రాజకీయాధికారాల వికేంద్రీకరణ పద్ధతిని ప్రజాస్వామ్య సామ్యవాదం సమర్థిస్తుందనీ ఇక్కడ జరిగిన సభలో ఆంధ్ర ప్రజా సోషలిస్టుపార్టీ కార్యకర్త శ్రీ కాటకొండ నరసింహారెడ్డి అన్నారు. సభకు జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి ఆర్ ఎస్ రత్నం అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టుల యంత్రత్వ విధానంలోని ప్రమాదాలను శ్రీ నరసింహారెడ్డి వివరించారు కమ్యూనిస్టు పార్టీకీ, ప్రజాసోషలిస్టు పార్టీకీగల భేదాలను శ్రీ రత్నం వివరించారు ప్రజాసోషలిస్టు పార్టీని బలపరచవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు

వెనుకటి కంట్రోలు ధరలకు కొనుగోలు చేయాలి

కాకినాడ, డిసెంబరు 21: గ్రామీణపంటకు ప్రస్తుతం అమలులో వున్న కంట్రోలు ధరలే ఇచ్చే పక్షంలో తమ పద్దెగల నిల్వ విద్యాలయ పరుకంటా కేంద్రప్రభుత్వాన్ని కేవ్యజాతి మిల్లులవారు సిద్ధిపేటని మిల్లు యజమానుల సంఘ కార్యదర్శి శ్రీ చలంచర్ల గంగేశ్వరరావు ప్రకటిస్తున్నారు

గ్రామీణపంటకు సవరించిన ధరలు అమలు చేయడం విషయమై ఆహార మంత్రి స్పష్టంగా ఒక ప్రకటన చేసి మిల్లుల వారి సందేహాలను నివారించాలని కోరుతున్నారు

బందరు పెలిఫోన్ ఎక్స్‌చేంజ్ సూరత కార్యాలయం

బందరు, డిసెంబరు 23: జిల్లాకేంద్రమైన బందరులో నూతనంగా నిర్మించిన భవనంలో పెలిఫోన్ ఎక్స్‌చేంజ్ కార్యాలయాన్ని నెలకొల్పారు.

ఈ కార్యాలయం ఇదివరకు కాలర్ పట్టణంలో ఉండేది. నూతన భవనానికి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ కె బాబూరావు ప్రారంభోత్సవం జరిపారు (స్వ వి)

కళా వెంకట్రావుకు ఉపాధ్యాయుల వినతి

అమలాపురం, డిసెంబరు 26:— కాలూకా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ప్రతినిధులు శ్రీ చిక్కాల గంగేశ్వరరావు శ్రీ దువ్వూరి వెంకటేశ్వర్లు, తణుకులో 17 వ శ్రీ కళా వెంకట్రావుకు కలుసుకుని వినతిపత్రం సమర్పించారు

పాఠ్యపుస్తకాలు ప్రచురిస్తున్నందుకు, విశాఖ, అనంతపుర జిల్లాలలో ఈ విధానమునుంచి గ్రాంటు బదులు స్వాధీనం చేసుకుంటున్నందుకు పూర్వాపాదాలు వల్లడిస్తూ విద్యార్థులు శరవరి పోవుటసంఖ్య పెంపుదల ఉద్యోగ రద్దు చేయాలనీ, కేంద్రప్రభుత్వం స్వీకరించి వేతనాలు పెంచాలనీ, అదనపు కరువు బత్తెం రూ 6 గత ఏప్రిల్‌నుంచి చెల్లించటే వెంటనే ఇప్పించాలనీ కోరారు మంత్రి పేటినిగురించి శ్రద్ధవహిస్తామని చెప్పారు

రించారు

హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘం తన కార్యగృహం నిర్మించింది శ్రీ ఎ యస్ చెట్టి, శ్రీ టి వీరభద్రరావు, శ్రీ బంగారు విశ్వనాథం, ప్రభృతులు దేశముఖ్ దంపతులకు స్వాగతమిచ్చారు. శ్రీమతి కె అన్నపూర్ణాదేవి సంఘసభ్యురాలు ప్రసంగించారు దేశిక బహుమతులను చూపారు

శ్రీ కె యస్ కృష్ణారావు అధ్యక్షతన సభ జరిగింది శ్రీ ఎ యస్ చెట్టి శ్రీమతి దుర్గాబాయి స్వాగతపత్రం సమర్పించారు శ్రీ దేశముఖ్‌కు శ్రీ వీరభద్రరావు స్వాగతపత్రం సమర్పించారు శ్రీ దేశముఖ్ ఈ సంఘంచేస్తున్న కృషిని ప్రశంసించారు స్త్రీలు ప్రయోజకరమైన వృత్తులను నేర్చుకుంటున్నందు అభినందించారు

శ్రీమతి దుర్గాబాయి మాట్లాడుతూ సంస్థ నిర్వహణకు ఉత్సాహం, శ్రద్ధాసక్తులు వుంటే నిధులు అవే సమకూరుతాయని, ద్వితీయ ప్రణాళికలోని పథకాల అమలుకు డబ్బుకంటే శ్రమదానం ఎక్కువ అవసరమని చెప్పారు స్త్రీల అభ్యున్నతికి జరుగుతున్న కృషిని తెలిపారు ఇటువంటి సంస్థలు, కేంద్రాలు నుంచి అర్హులైన స్త్రీలకు కేంద్ర సాంఘిక సంక్షేమమండలి తన ఉపాధి కల్పిస్తుందని చెప్పారు

శ్రీ వి యస్ కృష్ణా ప్రసంగించిన తరువాత వినోదప్రదర్శనలు జరిగినవి శ్రీమతి కె అన్నపూర్ణ బందర మర్పించారు

ఏలూరు బాలానంద కేంద్రానికి దుర్గాబాయ్ రాక

ఏలూరు డిసెంబరు 24: కేంద్ర సాంఘిక సంక్షేమమండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్, శ్రీమతి ఎ వి కృష్ణారావు నిన్న బాలానంద కేంద్రాన్ని సందర్శించారు.

చిరంజీవులు సామ్రాజ్యం, సుశీలమణి వారికి స్వాగతం చెప్పి పూలహారాలు వేశారు శ్రీమతి దుర్గాబాయి కేంద్రంలో నృత్య, సంగీత, చిత్రలేఖనం మొదలైనవాటికి సంబంధించిన శాఖలను తనిఖీచేసి సంతృప్తి కలిగించారు.

వారానికి ఒక పద్యం కంఠస్థం చేయాలి

విద్యార్థులకు సలహా - అమరాపురంలో సన్మానసభ

ముడుపర్తి, డిసెంబరు 26 అమరాపురం ఉన్నత పాఠశాలలో పూర్వపు సంఘ వార్షికోత్సవం, వేమన జయంతి, కవిసమ్మేళనం జరిగాయి

శ్రీ కల్లూరు సుబ్బారావు ప్రారంభం చేస్తూ ఇతర భాషలకంటె తెలుగు ఎలా మధురమైనదో పోదాహరణంగా వివరించారు విద్యార్థులు వారానికి కనీసం ఒక పద్యమైనా కంఠస్థంచేయాలనికోరారు విద్యార్థులుగద్యపద్యాలువినిపించారు శ్రీ కల్లూరు ఉమామహేశ్వరం కావ్యగానం చేశారు శ్రీ కళ్ళే సూర్యనారాయణ శర్మ వేమనగురించి ఉపన్యసించారు శ్రీ యాపాకతారం నారాయణ శర్మ తాము అనువదించిన భర్తృహరి గ్రంథాన్ని శ్రీ కల్లూరు సుబ్బారావుకు అంకితమిచ్చారు శ్రీ యం నాగేశ్వరరావు గ్రంథం ఆవిష్కరించారు. శ్రీ టి భీమసేనరావు కవిని సూతన పద్యాలతో సత్కరించారు

శ్రీ కల్లూరు సుబ్బారావు మాట్లాడుతూ ఇక తాము పూర్వపు సేవకే తమ జీవితం వినియోగిస్తామన్నారు శ్రీ నారాయణశర్మ కరణాల ప్రతిభను ప్రశంసించారు

భారతీయ సంస్కృతి: పురుషోత్తం వివరణ

కాకినాడ, డిసెంబరు 19 ఋగ్వేదాన్నీ, గీతనూ ఉల్లేఖనగానీ పరిచయిస్తేనే, భారతీయుల తాము సాంస్కృతికంగా తక్కువ జాతరమనే భావాన్ని పొందవలసిన అగత్యమేమీ ఉండదని విజయవాడ కళాశాల సంస్కృతాధ్యాపకుడు శ్రీ జటాబల్లభుల పురుషోత్తం 17వ తేదీన కోడు ఉన్నత పాఠశాలలో ప్రవచనిస్తూ అన్నారు

సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ శ్రీరాములు అధ్యక్షత వహించారు

శ్రీ పురుషోత్తం తమ ఉపన్యాసంలో భారతీయ విజ్ఞానం గ్రీకులూనూ, తదితర దేశాలలోనూ పూర్వం ఏ విధంగా వ్యాప్తి పొందిందో వివరించారు.

ఇక్కడ జరిగిన సభకు ముందు కైకరం గ్రామంలో జరిగిన మరొక సభలో శ్రీ పురుషోత్తం భారతీయ తత్వశాస్త్రాన్ని గూర్చి, భారతశాస్త్రాలలో పూర్వం పొందించిన అభివృద్ధిని గూర్చి తెల్పారు.

ఉస్మానియా విద్యార్థులకు విజయవాడలో సత్కారం

విజయవాడ, డిసెంబరు 25 భారత యువకళామండలి (తెలంగాణా ప్రాంతశాఖ) నూతనకార్యకర్త వి నారాయణ కరణ్ రెడ్డిగారి జాయకత్వాన జాతాపు 40 మంది విద్యార్థులు వచ్చిన నందున్నంలో, వారి గౌరవార్థం అరుణోదయ సంగీత నాట్యమండలి సభ జరిపారు

శ్రీ చదలవాడ పిచ్చయ్య అతిథులను ఆహ్వానిస్తూ, కళలు జాతీయ జీవితాన్ని తీర్చి దిద్దగల ప్రధాన సాధనాలనీ, తమ నాడు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలవారు ఒకరినొకరు సమ్యంగా అర్థం చేసుకొని, ప్రాంతీయ విభేదాలు మరిచి, సమైక్యభావాన్ని పెంపొందించుకోవటం అవసరమనీ చెప్పారు. శ్రీ పెద్దాపూరి అడుసుమాడలలో పురోగమించి, జాతి పర్వతోన్ముఖాభివృద్ధికి కృషి చేయటానికి అనువైన సమస్తాన్నీ యువకులు అలవర్చుకోవాలని కోరారు

శ్రీ నారాయణ కరణ్ రెడ్డి సమాధాన మిస్తూ భారతదేశమైక్యతకూ, పామరప్రజానికి ఇటువంటి కళాకేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయనీ, అరుణోదయ కళా సమితి హైదరాబాద్‌లో నెలకొల్పితే పూర్తిసహాయం, సహకారాలు ఇస్తామనీ అన్నారు.

లాంలో రైతు దినోత్సవం

గుంటూరు డిసెంబరు 22 లాం గ్రామంలోని వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో నిన్న జిల్లాకలెక్టరు శ్రీ ఎం ఆర్ పాయ్ అధ్యక్షతన బందర వార్షిక రైతు దినోత్సవం జరిగింది

మిరపపంట పరిశోధనాధికారి శ్రీ వి ఎస్ మూర్తి, సభాధ్యక్షులకూ, సభికులకూ స్వాగతంచెప్పి ఈ ఉత్సవాలవల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి రామారావు రసాయనిక ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించి రైతులచేత అధికపంట పండించేందుకు ఉద్యోగులు చేస్తున్న కృషిని తెల్పారు శ్రీయుతులు వి వెంకట్రామయ్య, జాగి వేని అన్నయ్య వ్యవసాయశాఖ సలహాలవల్ల తాము పొందిన లాభాలను తెల్పి, రైతులంతా కూడా ఈ శాఖ సహాయాన్ని పొంది ఎక్కువగా పండించేందుకు ప్రయత్నించాలని విజ్ఞప్తిచేశారు కాసర సభ్యులు శ్రీయుతులు వాసిలాల గోపాలకృష్ణయ్య, వి వి శేషయ్య ఆధునిక వ్యవసాయ పద్ధతులవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు

మంచి కాయకూరలూ, పండ్లూ పండించిన రైతులకు కలెక్టరు భార్య శ్రీమతి కాంతాబాయ్ బహుమతులుపంచిపెట్టారు శ్రీ నిదిదరోలు అచ్యుతరామయ్య, ఆయనబృందంయక్షగాన ప్రదర్శన చేస్తారు

కాయకూరలు, మిరపకాయలు పండ్లు మొదలైన జాతిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనకు ఉదయం శ్రీ పాయ్ ప్రారంభోత్సవం జరిపారు

ఇతర అధ్యాపకులతో సమాన వేతనాలు

ప్రాచ్యభాషా పండితుల అభ్యర్థన

భీమవరం, డిసెంబరు 24: ఆంధ్ర విశ్వకళాపరిషత్తు అనుబంధ కళాశాలలో పనిచేసే ప్రాచ్యభాషా పండితులకు ఇతర అధ్యాపకులతో సమాన వేతనాలివ్వాలని, మొన్న జరిగిన కళాశాల పండితుల సమావేశంలో అభ్యర్థించారు

ఉదయం శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి అధ్యక్షతన విషయ నిర్ణయసభ జరిగింది సాయంత్రం శ్రీ పడింపల్లి రామభద్రరాజు అధ్యక్షత వహించారు శ్రీ టి వి రాఘవులు ప్రారంభం చేశారు

అధ్యక్షులు మాట్లాడుతూ పండితుల బోధనాసామర్థ్యం, జారి కాఠిన్యతలు, వేతనాలు ప్రస్తావించారు వేతనాలు వృద్ధి అవసరమని తాము భావిస్తున్నామన్నారు.

తరువాత పండితగోష్ఠి జరిగింది శ్రీ సూర్యనారాయణశాస్త్రి రసాలంకారం గురించి మాట్లాడారు కావ్యాలెప్పుడూ ధర్మప్రచారం చేసేవి అయివుండాలని వాల్మీకి, కాళిదాసాది, మహాకవులు ధర్మప్రబోధం చేయడంవల్లనే జారి కావ్యాలు చిరకీర్తి నార్జించినవని, చెప్పారు. శ్రీ కొల్లి అనంతపద్మనాభశాస్త్రి, శ్రీ దర్భా సర్వేశ్వరశాస్త్రి, కావ్యాలు ఇవాపరిపాధికాలో తెలిపారు

1954 పంచవర్షప్రణాళిక సమీక్షించి తృతీయశ్రేణిలో ఉత్తీర్ణులైన పండితులకు కళాశాలలో ప్రవేశం లేకుండా చేశారనీ, కనుక 1954 తరువాత ఉద్యోగంలో చేరినవారికి రెండు ప్రాచ్యభాషాపరిషత్తులలోనే పరీక్షలు నిర్వహించవలసి, అగత్యమేమీ ఉండదని విజయవాడ కళాశాల సంస్కృతాధ్యాపకుడు శ్రీ జటాబల్లభుల పురుషోత్తం 17వ తేదీన కోడు ఉన్నత పాఠశాలలో ప్రవచనిస్తూ అన్నారు

సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ శ్రీరాములు అధ్యక్షత వహించారు

శ్రీ పురుషోత్తం తమ ఉపన్యాసంలో భారతీయ విజ్ఞానం గ్రీకులూనూ, తదితర దేశాలలోనూ పూర్వం ఏ విధంగా వ్యాప్తి పొందిందో వివరించారు.

ఇక్కడ జరిగిన సభకు ముందు కైకరం గ్రామంలో జరిగిన మరొక సభలో శ్రీ పురుషోత్తం భారతీయ తత్వశాస్త్రాన్ని గూర్చి, భారతశాస్త్రాలలో పూర్వం పొందించిన అభివృద్ధిని గూర్చి తెల్పారు.

ఉస్మానియా విద్యార్థులకు విజయవాడలో సత్కారం

విజయవాడ, డిసెంబరు 25 భారత యువకళామండలి (తెలంగాణా ప్రాంతశాఖ) నూతనకార్యకర్త వి నారాయణ కరణ్ రెడ్డిగారి నాయకత్వాన జాతాపు 40 మంది విద్యార్థులు వచ్చిన నందున్నంలో, వారి గౌరవార్థం అరుణోదయ సంగీత నాట్యమండలి సభ జరిపారు

శ్రీ చదలవాడ పిచ్చయ్య అతిథులను ఆహ్వానిస్తూ, కళలు జాతీయ జీవితాన్ని తీర్చి దిద్దగల ప్రధాన సాధనాలనీ, తమ నాడు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలవారు ఒకరినొకరు సమ్యంగా అర్థం చేసుకొని, ప్రాంతీయ విభేదాలు మరిచి, సమైక్యభావాన్ని పెంపొందించుకోవటం అవసరమనీ చెప్పారు. శ్రీ పెద్దాపూరి అడుసుమాడలలో పురోగమించి, జాతి పర్వతోన్ముఖాభివృద్ధికి కృషి చేయటానికి అనువైన సమస్తాన్నీ యువకులు అలవర్చుకోవాలని కోరారు

శ్రీ నారాయణ కరణ్ రెడ్డి సమాధాన మిస్తూ భారతదేశమైక్యతకూ, పామరప్రజానికి ఇటువంటి కళాకేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయనీ, అరుణోదయ కళా సమితి హైదరాబాద్‌లో నెలకొల్పితే పూర్తిసహాయం, సహకారాలు ఇస్తామనీ అన్నారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాదు, డిశంబరు 27: కలెక్టరు ఎస్టేటు మేనేజరు శ్రీ జ నాగభూషణం డిశంబర్ 31 వ తేదీతో అవధిరద్దు అవడంచేత శ్రీకాకుళం జిల్లా జనరల్ డ్యూటీకి నియమితులైనారు

విజయనగరం ఎస్టేటు మేనేజరు శ్రీ వి. వి గోవిందరాజులుగారు పై కారణంవల్ల విశాఖజిల్లా జనరల్ డ్యూటీకి నియమితులైనారు

కాకినాడ ఆరోగ్యాధికారి జాతీయ కృష్ణమూర్తి రాజీనామాను గత జూలై 22 వ తేదీ నుంచి ప్రభుత్వం ఆమోదించింది

ప్రజారోగ్యశాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీరు శ్రీ యం వి. సూర్యప్రకాశం సింగపూరులో పబ్లిక్ హెల్తు సానిటరీ ఇంజనీరుగా భారత ప్రభుత్వ ఉద్యోగిగా ఫీల్డుకి 28 వ తేదీ పర్యంతం నియమితులైనారు

శ్రీ మహిబుద్దీన్ అహ్మద్ పంచాయతీలో కాంట్రాక్టరు అసిస్టెంటు సహకార సంఘాల రిజిస్ట్రారు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో సంఘపరిశీలక అభివృద్ధి ఉద్యోగిగా నియమితులైనారు

శ్రీ టి ఆలవందార్ సూరి, కర్నూలులో స

పరిశ్రమలకు పరపతి లభింప చేయడంలో బ్యాంకులకు మరిన్ని వీల్లు

ప్రభుత్వం కల్పిస్తుందని ఇండియన్ బ్యాంకు స్వర్ణోత్సవంలో కృష్ణమాచారి ప్రకటన

మదరాసు, డిసెంబరు 28: పరిశ్రమలకు పూనుకుని బ్యాంకులు ముఖ్యస్థానాల పరపతిని కలుగజేసేందుకు వీలుగా అవసరమైన శాసనచర్యను తీసుకొనటానికి కార్యప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇవ్వాళ సంసిద్ధతను కనబరచారు.

నిన్న రాజాజీమండపంలో ఇండియన్ బ్యాంకు రజతోత్సవంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనటానికి ఇది ఒక్కటే మార్గమనీ, దేశంలో ద్రవ్యం కులభంగా లభ్యమౌతున్నా అప్పు పుట్టటం కష్టంగా వున్నట్లు పారిశ్రామికులు చెపుతున్నారని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి అన్నారు.

స్వర్ణోత్సవమును ప్రారంభించిన రిజర్వుబ్యాంకు గవర్నరు ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానంలో బ్యాంకుల పాత్రను, కర్తవ్యాన్ని వివరించారు బ్యాంకులు పూర్వపు పద్ధతులను కొన్నిటిని మార్చుకొని పాలసం, ముందు చూపుతో వ్యవహరించటం అవసరమనీ కాకాలార్లకు వమంలేకుండా అదనపు సౌకర్యాలను స్వీకరించడానికి బ్యాంకులు సిద్ధం కావాలని శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ చెప్పారు

[illegible] ఆర్థికమంత్రి, రిజర్వుబ్యాంకు గవర్నరు రేపూ తమ కార్యక్రమాలను చేపట్టడానికి విస్తృతం చేసుకోవాలనీ, కలుపుకోడానికు వీలుగా నిలిపివేయడం [illegible] పరిశీలించాలని బ్యాంకులకు సలహా ఇచ్చారు.

స్వర్ణోత్సవం జరిగిన రాజాజీ హాలు బ్యాంకర్లు, పర్యకులు, పారిశ్రామికవేత్తలతో కిటకిట లాడిపోయింది. నిబ్బరపు ఉత్సాహాలతో పాల్గొనటానికి వీలుగా ఇరవయ్యవ శతాబ్దంలోని బ్యాంకు కార్యాలయాలను నిన్న ముఖ్యాన్నాం చూసివేశారు హాజరయిన వారిలో రాష్ట్రమంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, కక్కన్, మాణిక్యవేలు వున్నారు శ్రీ దండపాణి పిళ్లారి ప్రార్థనగీతాలాపనం ప్రారంభమైంది

బ్యాంకు కార్యదర్శి శ్రీ కె. పి. పార్థసారథి బ్యాంకును ఆశీర్వదిస్తూ జరిగిన శ్రీ కె. రాచార్య, శ్రీ కె. కాశు కోటి పీఠాధిపతి పంపిన సందేశములను చదివి వినిపించారు. కుటుంబ సభ్యులు తెలుపుతూ ఉపరాష్ట్రపతి డాక్టరు ఎస్. రాధాకృష్ణన్, గవర్నరు శ్రీ పి. వి. రాజమన్నారు, బొంబాయి గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ, ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ బి. వి. గిరి, పశ్చిమ పాకిస్థాన్ కృష్ణప్పారావు, పాకిస్థాన్ మంత్రులు, శ్రీ బి. రామారావు, కి. హెచ్. భాభాసందేశాలు పంపారు. ఇండియన్ బ్యాంకు నిధి ప్రతినిధుల కొందరు పంపిన సందేశాలను కూడా చదివినారు.

బ్యాంకు చైర్మన్ తరఫున స్వాగతం చెపుతూ శ్రీ కె. కాల సుబ్రహ్మణ్య అయ్యర్ బ్యాంకు పుట్టు పూర్వోత్పత్తి కాలను వివరించి యా 40 ఏళ్ళలో బ్యాంకు చాలా అభివృద్ధి అయిందని చెప్పారు 10 లక్షల పెట్టుబడి 66 లక్షలై 120 శాఖలతో దేశంలోనూ, మలయా, సింగపూరు, లండన్‌లోనూ వ్యాపారం జరుగుతోందని తెలియ చేశారు బ్యాంకింగ్ రంగంలో దక్షిణాదివారి పనుపిస్తేపుకి చిన్నాంగా పరిగణిస్తున్న ఇండియన్ బ్యాంకు దక్షిణాది లోని బ్యాంకులలో పెద్దది గనూ, దేశంలోని పండ్రెండు పెద్ద బ్యాంకులలో ఒకటి గనూ వుందన్నారు.

ఉత్సవమును ప్రారంభిస్తూ రిజర్వు బ్యాంకు గవర్నరు ఇంకా ఇల్లా చెప్పారు.

"సింహళంలో తుపాను భీభత్సంవల్ల రాబడులలో కొంత అలస్యం అయింది ఇవ్వాళ ఉదయానికి రావాలని ఏర్పాటు చేసుకున్నాను. అకస్మాత్తుగా నిన్న విమానాలను రద్దుచేశారు. సింహళంలో తుపానువల్ల చాలా ఆస్తి ప్రాణనష్టం కలిగిన విషయం మీకు అస్తి తెలిసివుంటుంది వారికి కలిగిన కష్టానికి మీరందరు పాలు భాగం తెలుపగలరని ఆశిస్తున్నాను

ఆర్థికమంత్రి ఉపన్యాసాలు ఇటీవల అమెరికాలో మాట్లాడినా కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశంలో మాట్లాడినా పాత్రంతో ప్రతిధ్వనించేటంతగా వుంటున్నాయి ఇది సాధారణంగా రాజకీయ వాదులకు అ సమాజం. ఈ సంస్థల రాజీనామాలు కూడా అందుకు భిన్నంగా వుండవని నా అభిప్రాయం

ఇండియన్ బ్యాంకు మంచి అభివృద్ధిలోవుంది. చాలా సంతోషం. యా 50 సంవత్సరాల క్రిందట మదరాసు, కలకత్తా బ్యాంకులపోటి ఎక్కువగా వుండేది అవే దరిమిలా ఇంపీరియల్ బ్యాంకు అయింది వారికి ప్రభుత్వ [illegible] శ్రీగావుండేది యాజమాన్యం [illegible] చేతిలో వుండేది వినిమయ బ్యాంకుల పోటికి కూడా భారత బ్యాంకులు నిలబడవలసి వచ్చింది కేంద్ర కార్యాలయాలు లండన్‌లో వున్నందున వానికి కూడా మంచిపలుకుబడి వుండేది అయినప్పటికి భారత బ్యాంకులు పోటికినిలబడి అభివృద్ధిఅయి ఒక భాయిని అందుకున్నాయి ఇది యా 50 ఏళ్ళ కృషిఫలితం అని చెప్పక తప్పదు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పదేళ్ళలో మన బ్యాంకులస్థితి ఏమిటి అని అడిగితే ఏమాత్రాన్నా చేయకుండా బ్యాంకులుగా వున్నవిత్తు మిగిలివస్తున్నట్టిగా, స్థిరంగా వున్నాయని చెప్పవచ్చును అందువలన మనం తృప్తిపడితే చాలదు. ఇల్లాంటి సమయాలు ఆత్మశోధనకు అవకాశం ఇస్తాయి బ్యాంకులు పూర్వం పరిశ్రమకు ముందుచూపు అవసరమైన ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానంలో పని చేయవలసివుంది మా ఇన్‌స్పెక్టర్ల నివేదికలను చూస్తూ వుంటే బ్యాంకులు పొదుపుగావున్నా నిర్మాణం, పరిపాలనకు సంబంధించిన చిక్కులు అధికంవున్నట్టు కనిపిస్తుంది నిబ్బందిని తీసుకోవటం, శిక్షణ ప్రమోషనులకు దీనికి సంబంధం వుంది మూడో ఇంతవరకు వ్యక్తుల ప్రభావంవున్న బ్యాంకులకు, సంస్థలుగా మారిపోతున్నవానికి మధ్యరకంగా వుంటే మార్గం కనబడలేదు. చూడండి, ఇంపీరియల్ బ్యాంకు వ్యక్తిప్రాధాన్యం తగ్గి సంస్థగా మారిపోయింది. దానికి నియమాలతప్పు మానవత్వంతో సంబంధం లేదు పేటెంట్ బ్యాంకును అల్లాకాకుండా చిన్నవారికి అందుబాటుగా వుంచేటట్లు మారుతూ వుండటం సంతోషంగావుంది. ఇప్పుడు ఏ రెండుమను ఎవరైనా కలుసుకోవచ్చును. మరికొన్ని సంస్థలలో వ్యక్తులకు ప్రాధాన్యం వుంది ఈ రెంటికి మధ్యస్థమైన మార్గం ఆలోచించటం అవసరం బ్యాంకింగ్ వ్యవహారాలకు సంబంధించి వంత వరకు మన బ్యాంకులు బాగానే పనిచేస్తున్నాయి నిజమే బ్యాంకులకు విపరీతమయిన లాభాలు వచ్చాయి ఇండియన్ బ్యాంకుకూడా వచ్చివుంటాయి, అయితే భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటే బ్యాంకులు కొంతసాహసంతో పనిచేయవలసి ఉంటుంది. వ్యాపారంతో, పరిశ్రమలతో సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి బ్యాంకులు. కొంచెం ఆధారణీ మారాలి ఆదీగాక పట్టణాల్లోనే పనిచేయకుండా పల్లెలకు కూడా వ్యాపించాలి తప్పదు కాబట్టి స్టేట్ బ్యాంకు మాత్రం పల్లెప్రాంతాలకు పోతోంది. ఈనూతన బాధ్యతను వహించటానికి ఇవ్వాళ కాకపోతే రేపైనా బ్యాంకులు సిద్ధంకావలసివుంటుంది. నా భావాలకు అనుగుణంగా బ్యాంకులు వృద్ధిఅయి ప్రజలకు ఎక్కువ సేవచేయాలంటే అది పెద్దదిగా ఏర్పడాలి. ఇటీవల బొంబాయిలోని ఒక పెద్ద బ్యాంకు కలకత్తాలోని ఒక పెద్ద బ్యాంకు విలీనం అవ్వాలని నిర్ణయించుకున్నాయి. అది శుభసూచకం, పరిణామం మార్గం అని నా అభిప్రాయం. ఇండియన్ బ్యాంకు దేశంలోని బ్యాంకులలో అగ్రస్థానం కాక పోయినా ద్వితీయ స్థానం పొందటానికి యత్నంచేయాలి ఇది కేవలం దక్షిణాది బ్యాంకుగా వుంటే చాలదు సెంట్రల్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకులు ఎల్లా దక్షిణాదికి బ్యాపిస్తున్నాయో అల్లాగే ఇండియన్ బ్యాంకు ఉత్తరాదికి బ్యాపించి ఉత్తరాదివారికి దక్షిణాది పిండివంటల రుచి చూపించాలి. ఇందు కలవ సంకుచితత్వం లేదు రాజకీయ ప్రయోజనం కూడా వుంటుంది యా 40 ఏళ్ళ క్రిందట చూపించిన సాహసం దూరదృష్టిని ఇండియన్ బ్యాంకు డైరెక్టరు ఇప్పుడు కూడా చూపించగలరని ఆశిస్తున్నాను"

శ్రీ టి. టి. కృష్ణమాచారి స్వర్ణోత్సవ సంస్మరణోపన్యాసంలో ఇల్లాంటి సమయం విమర్శకు ఉపకరిస్తుందన్నారు 1908లో ఆర్వత్ నాట్ కంపెనీ దివాళా తీసినప్పుడు ఏర్పడిన ఈ బ్యాంకు దినదినాభి వృద్ధిఅయి బాగా పైకి వచ్చింది గడచిన ఏడాది బ్యాంకులకు మంచిపంట పండింది ఇండియన్ బ్యాంకు కూడా చాలా లాభం చేసి వుంటుంది అయితే డైరెక్టర్లు భవిష్యత్ గూర్చి తీవ్రంగా ఆలోచించ వలసిన అవసరం వుంది. రానున్న కాలం చాలా గడ్డుకాలం. ఉనికిని సార్థకం చేసుకోవేందుకు చాలా శ్రమపడక తప్పదు కొత్తకొత్త సమస్యలను ఎదుర్కొని కొత్త అవసరాలను తీర్చవలసి వస్తుంది ప్రజల నుండి సంబదను సేకరించాలి ఎంతో కష్టి, ఉత్సాహం వుంటేతప్ప అది సాధ్యంకాదు. పూర్వ పేరు ప్రతిష్ఠలు సంపాదించటానికి జాగ్రత్తగా వుంటేచాలు. నేడు మనం పోటీమధ్య వున్నాం. ఉత్తరాదివుండి, పెద్దసంస్థలనుండి పోటీఎక్కువ వుండవచ్చు రిజర్వుబ్యాంకు గవర్నరు చెప్పినట్టు అవి చాలా నిజం. దక్షిణాది పారిశ్రామిక అవసరాలను సేకరించటం ఎల్లాఅనేదికూడా గమనించాలి ఇల్లాంటిసంస్థలు పైకిరావాలంటే ఈ విషయాలను గమనించటం అవసరం. నిరుడు చాలమంది పరిస్థితుల్లో పడ్డాం. అనేక రాష్ట్రప్రభుత్వాలు ప్రజలనుండి అప్పుచేశాయి అదంతా బ్యాంకుల ద్వారా రిజర్వుబ్యాంకుకు చేరింది డబ్బు లభించటం కష్టం అయింది అయినా మన ఆర్థికస్థితి పెదకుంటా బయటపడ్డాం

ఇప్పుడు డబ్బుపరపరా ఎక్కువ చేయగలిగినస్థితిలో వున్నాం. అయినా పారిశ్రామికులు డబ్బులభించటం కష్టంగావుందంటున్నారు బ్యాంకు రేటు చాలా తక్కువగా వుందంటున్నారు. బ్యాంకులకు స్వల్పకాల పెట్టుబడులు కావాలంటున్నాయి అందువలన పరిశ్రమలకు డబ్బుఅందటం లేదు ఎల్లా ఈపరిస్థితిని ఎదుర్కొనటం బ్యాంకులు కొంతసాహసం చేయాలి పరిశ్రమలకు మధ్యస్థకాల పరపతి సౌకర్యాలు కలిగించాలి అందుకు ఏదైనా శాసనం అవసరంఅయితే చేయవలసి వుంటుంది

డబ్బుచలామణి ఇబ్బంది ఇల్లావున్నా మన్నికగల వాడకం వస్తువులకు గిరాకీ ఎక్కువగావుందని చెపుతున్నారు ఒక మోటారుకంపెనీ యజమాని కార్లను సప్లయి చేయలేకుండా వున్నామనీ జనం కార్లకోసం నిరీక్షిస్తున్నారనీ తీసుకొనివెళ్ళటానికి డబ్బును బ్యాంకులల్లో దాచేటట్లు ప్రజలకు బ్యాంకులు సద్బుచెప్పాలి. అక్కడే మన బ్యాంకింగ్ విధానం లోపంగా వుంది.

మనదేశంలో బ్యాంకింగ్ విధానం బ్రిటన్‌లో మాదిరిగా వుంది. అమెరికాలో పద్ధతి వేరుగా వుంది. ఈనాడు ఇంగ్లండులో సమస్య యేమంటంటే 18 లేక 14 బ్యాంకుల క్రింద 8 వేల శాఖలున్నాయి అయినాఇంకా విలీనీకరణ ధోరణి పోలేదు. మన దేశంలో బ్యాంకులకు కాకాబాబు సన్నిహిత సంబంధంలేదు. ఇంగ్లండులో బ్యాంకు మేనేజరు కాకాబాబునికి స్నేహితుడు గా, కలిసికాపురం చేసుకుంటూ వుంటాడు అందువలన ఎవరికో ఎల్లా వ్యవహరించాలో తెలుసు వారికి అందువలన పొదుపుచేసి కొన్ని పనులు చేయటానికి అవకాశం వుంది కాని అది మనదేశంలో సంభవం అనుకోను సాధారణంగా అల్లాంటి పని ఇక్కడ జరగదు కారణం ఏమంటుకు కాకాబాబు ముఖం చెల్లకుండు. అతనికి స్వేచ్ఛలేదు ప్రభుత్వంతో మేము చేసే పనిమీదా అది తప్ప జరగనాడే ఎవరికైతే రుణాలు అని పోటీ ప్రారంభిస్తాం. అదేకంపెనీలలో కూడా జరుగుతోంది. ఎవరూ ఏమీ చేయలేరు. మనమీద నమ్మకం. బ్యాంకు ఏమంటుంది ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకోవటం అవసరం అప్పుడుగాని పెట్టుబడి, అప్పు ఇవ్వటం సాధ్యం కాదు దురుద్దేశంతో జరగని తప్పులను పైవారు దాక్షిణ్యంతో చూచాలి తప్పనిసరి ప్రభుత్వాలకు కూడా మీరు ఇవ్వవచ్చును. ఆవిధంగా చేస్తే మీరు విస్తృతం కావచ్చును.

భద్రతతోపాటు సంస్థకూ వృద్ధి కావాలి శాఖలు ఎక్కువఅయి చాలా మంచికి సేవ చేయాలి ఈ సంస్థకైరెక్టర్లు ప్రజాసేవ ప్రధానంగా పనిచేస్తున్నారు. సంస్థను పొదుపుగా వుంచటానికి కృషి చేశారు. పొదుపానికి, సేవకుమధ్య తేడా వుంది. ఎదో ఒకటి అతిగా వుండవచ్చును. ఈ రెంటికి సమధ్యేమార్గమును అవలంబించవలసిన సంస్థ పెరిగి పెద్దదవుతుంది. బ్రహ్మోత్సవం జాటికి ఈ సంస్థ ఇతర బ్యాంకులను కలుపుకున్నా తేడా పోయి జాతీయ స్థాయిగా కూడా బ్రహ్మాండంగా వృద్ధికావగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ కృష్ణమాచారి అన్నారు

తిరువారూర శ్రీ కె. పి. రామస్వామి అయ్యర్ 26 ఏళ్ళుగా వరసగా డైరెక్టరుగా వుండి బ్యాంకుకుసేవచేసిన శ్రీ కె. కాలసుబ్రహ్మణ్యం అయ్యర్‌కు నీల్లును బహూకరించారు.

అధ్యక్షోపన్యాసంలో రామస్వామి అయ్యర్ ఇంకా ఇల్లా అన్నారు. "స్వర్ణోత్సవాలకు అధ్యక్షత వహించటం నాకు చాలా ఆనందంగా వుంది రిజర్వు బ్యాంకు గవర్నరు చేసిన ఎంతచిన్నవాడినో చెప్పమని అడిగారు నాకు యువకుడు అయ్యేకన్నా వుండాలని అందులో వున్నందుకు సంతోషం ఈ విషయం ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ఇటీవల మనోన్నతత వహించిన పదవులలో వున్నవారు మాలాంటి వృద్ధులు కొంతమంది తప్పనిసరి పడుతున్నామని ధర్మబోధనలు ప్రారంభించారు అధర్మ బోధనలు యువకులంగా పటిమున్నారని మాత్రం చెప్పదలచాను వారికి యువకులకు వుండవలసిన సుగుణాలు, మెరుపుపక, ఉత్సాహం లభించాలని కోరుకుంటున్నాను అందుకప్పటికీ వృద్ధులు గనూ యువకులుగనూ వుండటం సాధ్యమే నా అభిప్రాయం.

ఈ సంస్థ పుట్టుపూర్వోత్పత్తులు తెలియటానికి అవకాశం వున్నందుకు నన్ను అధ్యక్షుడుగా వుండమని కోరి వుంటారు. ఆ కోణంలో ఒక చేయి బ్యాంకు అవసరం అయింది శ్రీ వి. కృష్ణస్వామి అయ్యర్, పి ఆర్ సుందరయ్యర్ మంచి పలుకుబడి గలవారు కాకూఆరోజుల్లో న్యాయవాదిగా పేరు వుండేది కాకాబాబులను డైరెక్టర్లుగా చేర్చటంలో కాకాత్ర కొంత వుంది శ్రీయం. ఆదినారాయణయ్య, కార్యదర్శి విద్యాసాగర్ పాండ్యా అమూల్యమైన సేవచేశారు రిజర్వు బ్యాంకు గవర్నరు, కేంద్ర ఆర్థికమంత్రి బ్యాంకులు కొంచెం కాకాసేంచి పని చేసే పైకి రావాలన్నారు. నిజమే. కాకాసేంచే ధైర్యం కలుగుటకు ముందు స్థిరత్వం అవసరం. ఆ పుకారినే ఈ బ్యాంకు డైరెక్టర్లు చేశారు యా భవిష్యత్ కిందట మనదేశంలో బ్యాంకింగ్ చాలా ప్రాచీనమైంది మనకు గవర్నరుగా పనిచేసిన శ్రీ ప్రకాశం తండ్రి హుండీ వ్యాపారస్థుడని మీకు తెలిసి వుండవచ్చును బారి హుండీలు దేశంలో ఎక్కడైనా చెల్లేవి. ఇంపీరియల్ బ్యాంకుకుచెచ్చి కాకాసేంచే పనివరకు మన దేశంలో బ్యాంకింగ్ వృద్ధిలో వేవుంది శ్రీ కృష్ణస్వామి అయ్యర్ పూర్వప్రాయ సిద్ధమైన బ్యాంకింగ్ వ్యాపారాన్ని పునరుద్ధరించారు. అంతవరకు ఈవ్యాపారం ముఖ్యంగా నగరశ్రేష్ఠులు, గుజరాతీల చేతులో వుండేది వారి కృషి ఫలితంగా ఈవ్యాపారం విస్తృతం అయింది" అన్నారు

మదరాసు మరీఫ్ శ్రీ యం ఎ యం ముత్తయ్య చెట్టియార్ వందనము లర్పిస్తూ ఇటీవలనే ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడ వలసిన బాధ్యత బ్యాంకులపైన వున్నట్లు గుర్తించారనీ ఈవిషయంలో ఇండియన్ బ్యాంకు తన ధర్మాన్ని నేరవేర్చిందనీ చెప్పారు

స్వర్ణోత్సవం సందర్భమున అయిదు అధనపూర్తిగా చెల్లించిన బాటాలకు ఒక దు 100 లు పూర్తిగా చెలించిన బోనసు బాటాను ఇవ్వాలనీ, సిబ్బందికి 50 శాతాల చొప్పున బోనసుగా ఇవ్వాలని పాలకవర్గం నిర్ణయించారని శ్రీ ముత్తయ్య చెట్టియార్ ప్రకటించారు. బోనసు 28 లేదిన బ్యాంకు కార్యాలయములలో బట్వాడా చేస్తారని కూడా తెలియజేశారు.

ఆంధ్ర మంత్రుల ప్రశంస

హైదరాబాదు, డిసెంబరు 28:— ఇండియన్ బ్యాంకుని 50 యేళ్ళ క్రిందట స్థాపించిన వారి దూరదృష్టిని జాతి అవసరాలను మనస్సులో ఉంచుకొని తగు విధముగ ఈ యేబది ఏండ్లుగా ఆ సంస్థను ఆదర్శప్రాయంగా నిర్వహిస్తూ వచ్చినవారిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు మంత్రి శ్రీ యన్ సంజీవరెడ్డి, మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగార్లు నిన్న హాయంత్రం విశేషంగా కొనియాడారు.

ఇండియన్ బ్యాంకు స్వర్ణోత్సవాల సందర్భమున ఆంధ్ర యువతీమండలి ధన సహాయం జరిగిన సభ ప్రారంభోత్సవమును ఆర్థికమంత్రి శ్రీ బి గోపాలరెడ్డి జరిపారు. శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

స్థానిక పీఠాధిపతి శ్రీ వి. జి. పరమేశ్వరయ్యర్ ఆశీర్వాదం చెప్పారు. ఆ మహిళలకు స్వాగతం అభినందనలు తెలిపారు. రాష్ట్రమంత్రులు, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు ఉన్నారు.

డా॥ బి గోపాలరెడ్డి స్వర్ణోత్సవములు ప్రారంభోత్సవం జరుగుతూ, కాము సింగరేణి గనుల నిమిత్తం ఇంకా కొంత ఎక్కువ ధనసహాయాన్ని ఇండియన్ బ్యాంకు నిర్వాహకులను కోరటానికి కాము తన కార్యదర్శి మద్రాసుకు పంపుతున్నామని చెప్పారు. తన్యాంకు ఆర్థిక సహాయం విషయంలో ప్రభుత్వంతో ఎప్పుడూ సహకార భావంతో వ్యవహరిస్తోంది మద్రాసు ప్రభుత్వం రెండు మూడు ఋణాలు ప్రకటించినపుడు ఈ బ్యాంకు ఉత్సాహంతోను, తొందరగాను రుణపత్రాలకు చందాలు చెల్లించి సహకరించి ధర్మాన్ని చేస్తుంది. కాము ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇండియన్ బ్యాంకు అదేరీతిని సహకారం చూపిందని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

ఇండియన్ బ్యాంకుకి దేశం మొత్తం పైగల 120 శాఖలలో ఆంధ్రప్రదేశ్ యందు 28 శాఖలున్నాయనీ దానిని ఆంధ్రుల బ్యాంకుగానే భావిస్తున్నామని ఆయన అన్నారు

ప్రణాళిక కాలంలో దేశము పరిశ్రమాభివృద్ధిని ప్రోత్సహించుటకు బ్యాంకుల సహకారం చాలా ముఖ్యమైనదని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు "పారిశ్రామికులు పెట్టుబడులకు తగినంత భద్రతలేక చాలా కష్టపడుతున్నారనీ దేశంలోని సహకార బ్యాంకులు వారికి సహాయం చేయగల స్థితిలో లేవని అన్నారు. ఈ సహకార బ్యాంకులు యిచ్చే ధనసహాయం ఆంధ్రప్రదేశ్ లో ప్రజలుచేసే మొత్తం ఋణాలలో అతి తక్కువ ఎక్కువ లేదు ప్రభుత్వరంగము, వ్యాపార రంగములలో బ్యాంకులనుంచి ధనసహాయం లభించటం చాలా అవసరమై ఉన్నది. ప్రజల విశ్వాసాన్ని పొందాలంటే బ్యాంకులు ఋణాల దరఖాస్తులను శీఘ్రగతిని పరిష్కరించాలి ఇండియన్ బ్యాంకు వారు కొత్తగూడెం గనులకై యిచ్చినట్లే కొంత ధనసహాయం చేశారు అబ్యాంకు నుంచి ఇంకా ఎక్కువ ధనసహాయాన్ని అర్థించటానికి యీ రోజున మద్రాసు వెడుతున్నాను." అని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

అగ్రనాయకత వహించిన శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలు ఇండియన్ బ్యాంకు అభివృద్ధి విషయమై విశేష ఆసక్తి కలిగి ఉన్నారని చెప్పారు. ఆంధ్రులల్లాంటి యీ బ్యాంకు చాలాయోగ్యులు అనుభవజ్ఞులు సంబంధం కలదని అన్నారు, బ్యాంకు ప్రధాన కార్యాలయము మద్రాసులో ఉన్నపూ ఆంధ్రప్రజలకు ఆంధ్రరాష్ట్రానికి దాని సహాయం యేమాత్రం తగ్గలేదని చెప్పి బ్యాంకుని యింతటి ఉన్నతస్థితికి తేవటానికి సహాయ భూతులైన ప్రముఖుల పేరును శ్రీ పంజీవరెడ్డి ప్రశంసించారు.

సమితిలో స్వతంత్ర పంథాదేశాల పాత్ర

కృష్ణమేనన్ వివరణ

పూనా, డిసెంబరు 27: ఏ వర్గంతోనూ చేరకుండా, స్వతంత్ర పంథా వలంబించే దేశాలు సమితిలో ప్రముఖ పాత్ర వహించాయని భారత రాజకీయ శాస్త్ర 30 వ మహాసభను ప్రారంభిస్తూ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్ తెలిపారు. ఆఫ్రికా సమస్యపై సమితి నుండి ఫ్రాన్సు వైదొలగాక ఈ విషయంలో భారత దేశం చేసిన కృషిని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు చిన్న, పెద్ద రాజ్యాల మధ్య సమైక్యతను పెంపొందించడానికి సమితి అవసరమనీ, వెనుకబడిన దేశాలకు, సమితి అమూల్యమైన సహాయం చేస్తోందనీ అన్నారు

అగ్రరాజ్యాలు రెండు వర్గాలుగా ఏడిపోయాయి, ఈ ఉభయవర్గాలను ఒక చోట చేర్చి సంప్రతింపులు జరిపేటట్లు చేయడం సమితి సాధించిన ఘన విజయమన్నారు. సమితిని ప్రపంచ రాజ్యాల పార్లమెంటుగా శ్రీ మేనన్ అభివర్ణించారు. అణు, ఉదజని అస్త్రాల భయం ఉన్న నేడు ఈ సంస్థ ఉండడం వల్ల యుద్ధానికి ప్రతిబంధకం ఏర్పడిందనీ, ఇదేమీస్వల్పవిషయంకాదనీ అన్నారు.

రెండులోపాలు

సమితి ఘనవిజయాలను పొదించిందీ కాని దానిలో ప్రధానంగా రెండు లోపాలున్నాయన్నారు మొదటిలోపం పైనాకు ప్రాతినిధ్యం ఇవ్వకపోవడమన్నారాయన. సమితిలో పైనాకు ప్రాతినిధ్యం అనే సమస్యే లేదు కాని నేడు సమితిలో ఉన్నది సరియైనవ్యక్తి కాదనీ, అందువల్ల అరవైకోటి ప్రజలకు అక్కడ ప్రాతినిధ్యం లేకపోయిందనీ అన్నారు. సమితి ధర్మప్రణాళిక రూపొందించడంలోనికి పాల్గొన్నిలోపాలు కలుగుతాయనే భావం ఉండడం రెండోలోపమన్నారు సమితి ఏర్పడిన ఏడో సంవత్సరంలో ఈ ప్రణాళికలో మార్పులు చేయాలని ఒక ప్రతిపాదన వచ్చింది. ఐదు అగ్రరాజ్యాల మధ్యా ఒప్పందంలేనిదే ఈ మార్పు జరుగదని భారతదేశం చెప్పింది. అలాంటి ఒప్పందమేఉంటే అసలు ప్రణాళికను మార్చవలసిన అవసరమే లేదు అన్నారు. సమితి రాజ్యాంగంలో నిరక్షేపలవల్ల సమితి లోపం ఏమీ రాలేదుకాని ఈ ప్రణాళికపట్ల విశ్వాసం లేకపోవడమే ఇందుకు కారణమన్నారు

భాషా విభాజనపై జరిగిన చర్చ మధ్యాన్ని భగ్నం చేయ వద్దనీ, మనకు అనేక శతాబ్దాల చరిత్ర ఉన్నా, గత 10 సంవత్సరాలుగా మాత్రమే మనం స్వతంత్రులముగా ఉన్నామనే విషయాన్ని గుర్తించాలనీ ఆయన కోరారు

మనం అంతా ఏకంగా వుండడం వల్లనే అంతర్జాతీయ రంగంలో మనకు గౌరవం ఏర్పడిందన్నారు జనాభాలోని వివిధ జాతుల నిష్పత్తిని బట్టి పార్లమెంటు ఏర్పడ రాదనీ కూడా శ్రీ మేనన్ తెలిపారు.

ఆళ్లగడ్డ-ఆహోబిలం రోడ్డు

హైదరాబాదు, డిసెంబరు 26: ఆళ్లగడ్డనుంచి ఆహోబిలంకు రోడ్డు వేయించేందుకు ప్రభుత్వం రు. 1 లక్ష 76 వేలు కేటాయించింది. ఈ పనిని త్వరగా జరిపించవలసినదిగా కడపజిల్లా మంత్రి కాసర్ల సభ్యుడు శ్రీ కె. వి. తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. అహోబిలంలో యాత్రికుల సౌకర్యానికి విశ్రాంతి మందిరం నిర్మించేందుకు కనీసం రు. 50 వేలయినా తిరుపతి దేవస్థానం నిధులుంచి విశాలంగా ఇప్పించవలసినదిగా ఆ దేవస్థానం పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కాసర సభ్యుడు శ్రీ కె. వి. తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికకు అవరోధం

ప్రభుత్వ కార్మికవిధానంపై విమర్శ

ఎర్నాకుళం, డిసెంబరు 27 ద్వితీయ ప్రణాళిక జయప్రదంగా అమలు చేయడానికి భారత ప్రభుత్వ కార్మిక విధానం ఒక విఘ్నంగా అవరోధం కలిగిస్తోందని కార్మిక సంఘాల కాంగ్రెసు సమావేశంలో ప్రతినిధులు చాలామంది తమ అభిప్రాయాలు వెల్లడిచేశారు. ప్రణాళిక విఫలమైతే అభివృద్ధి నిరోధకులకు విజయమనీ, కార్మికులకు, దేశానికి నష్టమనీ, వివరించారు

సమావేశకు కార్యదర్శి శ్రీ యన్ ఎ జాంగే నివేదిక సమర్పించారు బెంగాల్ ప్రతినిధులు మినహా అందరూ నివేదికను బలపరిచారు

జాతీయాభివృద్ధి కృషిలో కార్మికులు తమ విధులను చక్రమంగా నిర్వహించాలనీ, మూర్ఖతరంకాదని నివేదికలో పేర్కొన్నారు. కార్మిక కాంగ్రెసు ప్రస్తుతం చాలా బలహీనంగా వున్నదని దానిని పునరుజ్జీవింపజేయాలనీ ప్రతినిధులు సూచించారు. పరిశ్రమలు పెంపొందించడంలో ఆయా ప్రాంతాలకు సముచిత ప్రాముఖ్యం చూపించేటట్లు కార్మిక సంఘాలు ఆందోళన చేయాలని ప్రతినిధులు కోరారు.

పిలియంతరవరకు సమ్మెలు నివారించాలని నివేదిక కొట్టివేయడానికి సుప్రసిద్ధులు బెంగాల్ ప్రతినిధి శ్రీ తోబిన్ ముఖర్జీ అధ్యంతరం తెలిపారు. ప్రభుత్వం కార్మికుల వేతనాల పెంపుదల విషయంలో తమ వైఖరి మార్చుకోలేదని విమర్శించారు ఆంధ్ర ప్రతినిధిగా శ్రీ కె. యల్. నరసింహం పాల్గొన్నారు.

చైనా కార్మికుల సందేశం

చైనా కార్మిక సమాఖ్య కార్యదర్శి శ్రీ లియూషాంగ్ ప్రసంగిస్తూ వలసవాదానికి వ్యతిరేకంగా పిండ్లతరబడి పోరాడి విజయం సాధించిన చైనా, భారతదేశాల ప్రజలు పరస్పరం సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు ఇంకా ఎక్కువగా కలుపుకుంటూ వుండాలని, అంతర్జాతీయ రంగంలో చైనాకు భారతదేశం ఇస్తూవచ్చిన సహకారాన్ని చైనా ప్రజలు మరువలేరని చెప్పారు. భారత కార్మికులు జాతీయాభివృద్ధికి చేస్తున్న కృషిని చైనా కార్మికులు ఎంతో మెచ్చుకుంటున్నారన్నారు.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రంలో ఉత్పత్తి

1956-57 లో నూటికి 20 వంతులు అధికం

న్యూఢిల్లీ, డిసెంబరు 27: విశాఖలో 1956-57 లో నౌకానిర్మాణ కేంద్రంలో జరిగిన మొత్తం ఉత్పత్తియాస్తి ఆ మునుపటి సంవత్సరం కంటే నూటికి 20 వంతులు, 1954-55 తో పోల్చితే నూటికి 40 వంతుల అధికమేనని నిర్మాణకేంద్రం పాలకవర్గ సభ్యుల 1956-57 నివేదిక తెలియచేస్తున్నది సంస్థ పదవ వార్షిక సమావేశంల

భారత పోటీ కాంగ్రెసు

మైత్రా సూచన

బొంబాయి, డిశంబరు 28: దేశంలో ఒక పోటీ కాంగ్రెసు సంస్థను ఏర్పాటు జేసే అంశాన్ని పరిశీలించవలసినదిగా, బెంగాల్ పోటీ కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. సి. మైత్రా ఇక్కడ సమావేశం అవుతున్న పోటీ కాంగ్రెసు వాదులను కోరారు.

సంయుక్త మహారాష్ట్ర కాంగ్రెసు వర్గ తన సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఈ పోటీ కాంగ్రెసు సంస్థను "జనతా కాంగ్రెసు" అని పిలవాలనీ, ఆచార్య వినోబాభావే సిద్ధాంతాలకు అనుగుణంగా ఈ సంస్థ ప్రజలకు సేవచేయాలనీ, ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ మైత్రా సూచించారు.

పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, జూనాగఢ్, విదర్భ, సౌరాష్ట్రా, మైసూరు, మద్రాసు, తదితర ప్రాంతాల నుంచి వాదాపు రెండు వందల మంది ప్రతినిధులు ఈ సమావేశానికి వచ్చారు.

శ్రీ మైత్రా మాట్లాడుతూ కాంగ్రెసును పునరుజ్జీవింపచేయటానికి తలపెట్టిన చర్యలు విఫలమైనాయని, కాంగ్రెసు సంస్థలో ప్రజాస్వామ్యానికి స్థానం లేకుండా పోయిందనీ విమర్శించారు.

కాంగ్రెసు నాయకులు ముఖం తప్పించే పద్ధతిలో వ్యవహరిస్తున్నారన్నారు.

మహారాష్ట్ర నాయకుడు డాక్టర్ టి ఆర్ నారాయణ స్వామి సమావేశానికి అధ్యక్షత వహించారు.



తయారు చేసినవారు:
గవర్నమెంట్ మాచ్ వర్క్స్, పెరంబూరు, మద్రాసు

మద్రాసు గవర్నమెంటు వాణిజ్య పరిశ్రమ శాఖలో ఒక డివిజన్ శిక్షణను పొందినవారే పనిచేస్తూన్నారు.

మద్రాసు సిటీ ఆంధ్రప్రదేశ్ పోర్ట్, పెరంగ్ పేటెంట్,
సేవసదన్ ప్రొడక్ట్స్ సిండికేట్, 292, టి హెచ్ రోడ్డు, మద్రాసు-21 ఫోన్ 8189

కళాపూర్ణోదయము

పరిష్కర్త: శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రి

శాస్త్రకారులు వ్యాఖ్యతో పూర్వముద్రణలోని 624 తప్పులు సవరింపబడినవి 15 ప్రాత్రప్రతులు పరిశోధించి పరిష్కరించిన ప్రబంధము. పూర్వచరిత్రాంశములు, పాఠాంతర, పాఠభేద, గ్రంథలోపాద్యంశములు, సమగ్రముగా విశదీకరింపబడినవి. మూలపు విమర్శనలు కూడ చేర్చబడినవి.

పవిత్రం-గ్లేజ్‌కాగితం, క్యాబినెట్ సైజు: వెల రు 6/-

పబ్లిషర్స్: అద్దేపల్లి అండ్ కో-సరస్వతీ పవర్ ప్రెస్-రాజమండ్రి.

రష్యా రిపబ్లిక్
పుస్తకప్రదర్శనము
★
తెనాంపేట, కాంగ్రెసు ఎగ్జిబిషన్
గ్రౌండ్స్‌నందు
తప్పక చూడండి
★
వివరములు.
తేదీ: నుండి 2 గం॥ నుండి రా॥ 9 గం॥ వరకు
సెలవు దినములు అదివారములు. } ఉ॥ 9 గం॥ నుండి రా॥ 9 గం॥ వరకు

మైసూరు ప్రభుత్వము, నోటిఫికేషన్

భద్రా రిజర్వాయర్ టన్నెల్ పనికి, లోగడ టన్నెల్ తోలాడు పనులు విజయవంతముగా చేసిన ప్రముఖ భారముల నుండి నిర్ణయించిన ఫారములో యీ క్రిందివివరించిన మూడు సెక్షనులపనికి టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు.	పొడవు అడుగులు	కంట్రాక్టు మొత్తము	బయానా మొత్తం.	పనిపూర్తిచేయ వలసినకాలం
		రూ.	రు	
సెక్షన్-1 అప్రోచ్ పోర్టల్-1వ పాయింట్ మధ్య అప్రోచ్ పోర్టల్ నుండి సెంట్రల్ పాయింటువరకు పోరంగము తోలుటపని	1158	11,10 000	22,200	15 నెలలు
సెక్షన్-2 అప్రోచ్ పోర్టల్ మరియు 1వపాయింటుయొక్క సెంట్రల్ పాయింట్ నుండి 1,2పాయింటుల సెంట్రల్ పాయింటువరకు గల సెంట్రల్ పాయింటు పోరంగపుపని	8002	24,65,000	49,800	21 నెలలు
సెక్షన్-3 1,2 పాయింటుమధ్యగల సెంట్రల్ పాయింట్ నుండి 2, 3 పాయింటుల మధ్యగల సెంట్రల్ పాయింట్ వరకు పోరంగపుపని	8114	26,55,000	51,100	21 నెలలు

2. టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, టన్నల్ డివిజన్‌వారి ఆఫీసు నందు 1958 జనవరి 28 వ తేదీ సా॥ 4 గం॥ వరకు దాఖలు చేసికొనుదురు అయా టెండరుపంట దాఖలుచేయవలసిన బయానాసొమ్ము అయా సెక్షన్ కొరకు గా పూచుబడియున్నది టెండరు దాఖాస్తుపెట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, టన్నల్ డివిజన్‌వారి ఆఫీసులో ప్రతిదినము సా॥ 4 గం॥లవరకు-శెలవు దినములు, ఆదివారములు మినహా, యీ క్రింద వివరించిన మొత్తములు చెల్లించి పొందవచ్చును

1. టెండరు ఫారము: రు. 8 09
2. రేట్లు తెలుపుటకు ఖాళీ షెడ్యూలుఫారము రు. 8 61
3. టెండరుయొక్క సాధారణ షరతులు (స్పెసిఫికేషనులు) రు. 6 18
4. ప్లానుల కాపీలు రు. 4 12

టెండర్లు 1958 జనవరి 29 వ తేదీన అప్పటికి హాజరు కాగోరు టెండరర్లు లేక వారి అధికారం పొందిన యేజెంట్లుముందు తెరువబడును. కావలసిన యితర వివరములు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు టన్నల్ డివిజన్, బి ఆర్ టన్నల్ కాలనీ పోస్టు, నన్నగిరి తాలూకా, నీలూరు జిల్లా, వారినుండి పొందవచ్చును.

హెచ్. ఎస్. నారాయణ సెట్టి,
ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నెం. 1 టన్నల్ డివిజన్

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S Radha Krishna, at the Andhra Patrika Press, 6&7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.

హైదరాబాదు నవ్య సాహితీసమితి ఉత్సవాలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబరు 27 'న్యూఏజ్ సు కాలేజీలో నిండిన బారంలో హైదరాబాదు నవ్యసాహితీ సమితి ఆయిదవ వార్షికోత్సవాలు నిరాడంబరంగా, సాహిత్యఅకాడమీ యువ సంప్రదాయాలకు అనుగుణంగా జరిగినవి

శనివారంనాడు ఈ ఉత్సవాలకు డాక్టరు భోగరాజుపట్టాభిసీతారామయ్య ప్రారంభోత్సవం చేశారు. మొదటి రోజు కార్యక్రమాలకు మంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు. ఆదివారం సాయంకాలంపభకు డాక్టరు బి గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు సమితి అధ్యక్షుడు శ్రీ కుసుంగంటి సీతారామయ్యకు సమితి తరఫున ఆహ్వానం జరిగింది సమితి సభ్యుల రచనలూ, బొమ్మల ప్రదర్శనకు న్యాయమూర్తి శ్రీ కందా భీమశంకరం ప్రారంభోత్సవం చేశారు

ఆదివారం ఉదయం జరిగినసాహిత్య గోష్ఠిలో శ్రీయుతులు శ్రీపెరవలి రామకోటిశాస్త్రి, బి పుటుంబరాయశాస్త్రి పి ఎస్ ఆర్ అప్పారావు, డాక్టరు దివాకర్ల, గోరాశాస్త్రిగారలు పాలొన్నారు. కవిసమ్రాట్ నోరి నరసింహశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షత న మధ్యాహ్నం కథల సమ్మేళనం జరిగింది శ్రీయుతులు కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి, బోయి భీమన్న, వేదాల తిరువెంగళాచార్యులు, పాలంకి వెంకటరామచంద్రమూర్తి మొదలైన కథకులూ కవులూ పాల్గొని తమతమ రచనలను చదివారు. రెండు రోజుల లో మూడు సాహిత్యకార్యక్రమాలు జరిగినవి

సాహిత్యగోష్ఠి అధ్యక్షుడు వహించిన శ్రీ నోరి నరసింహశాస్త్రి ఇట్లా అన్నారు: "పరలోకపు పద్ధతులలో సాహిత్యం అభివృద్ధి చెందాలంటే పరయిన పద్ధతులు లోన కృత్యదయ మరుగు అవసరం. రచయితల నిర్మాణ కృషినీ, ధోరణినీ విమర్శకుడు గ్రహించి, కాలమనుగుణంగా వచ్చే కొత్త రచనలను నిష్పక్షపాతంగా పరిశీలించడం అవసరం. పాతదైనదంతా మరుచిపోతగ్గదని కట్టమంచి రామలింగారెడ్డివంటి వారంటే కొత్త రచనలు దప్పదప్పగా ఉంటున్నవని అక్కిరాజు ఉమాకాంతం వంటివారన్నారు ఇటువంటి విమర్శలు బహుశా చిరకాలం నిలబడవు. అయితే వారు విమర్శించిన రచనలూ పుస్తకాలూ శాశ్వతంగా ఉంటాయి-ఉంటున్నవి."

"విమర్శకు అందరికీ విమర్శించేందుకు ఒక ప్రాతిపదిక అనేది ఉంటుంది. మనోఅలాంటే అని వారి అభిప్రాయాలకు చిహ్నాలు కాగలవు అందుచేత ఇతరుల రచనలను ఆ ప్రాతిపదికలపై విమర్శించడం సమంజసం కాదు. అప్పుడప్పుడు సాహిత్యం వెర్రితలలు వేస్తుందనేమాట నిజమే. ఇటువంటివాటన్నింటిని దృష్టిలో ఉంచి సమకాలీన రచనలను విమర్శకుడు విమర్శించాలి సంస్కృతం, తెలుగుభాషలలో పరిజ్ఞానం సంపాదించడంతో తృప్తిపడక ఇతర సాహిత్యాల సంగతి చదవాల్సిన అవసరం కూడా విమర్శకుడు తెలుసుకోవాలి"

'సవలే' అనే అంశంపై శ్రీ బొడ్డపాటి పుటుంబరాయశాస్త్రి ఇట్లా చెప్పారు "జాటకాలు భూదిరిగానే పని-కాలం-స్థలంల మధ్య సవలలో కూడా సమన్వయం కొంతకాలం అవసరం. స్వయం సంపూర్ణమైనది కనుక సవలకు ఎక్కువ ప్రాముఖ్యం ఉన్నది"

"జాటకానికి నటులూ రంగస్థలం తదితరమైనవి కావాలి గతాన్ని ప్రత్యక్షంగా జాటకం చిత్రిస్తుంది, ప్రత్యక్షాన్ని గతంగా జాటకం చిత్రిస్తుంది సవలల కారణంగా, పద్యాలక్ష్యాలే నవజాతికి అధిక ప్రాముఖ్యం నచ్చింది."

డాక్టరు దివాకర్ల వెంకటావధాని ఇట్లా చెప్పారు: "కావ్యంలో కవి చెప్పదలుచుకున్న దానికి వివరంచెయ్యడానికి విమర్శకుడు ప్రయత్నిస్తాడు అంటే కవి ఏమి వ్రాయవలసినదీ నిర్ణయించే లక్షణినితో విమర్శకుడు సమాన మవుతున్నాడన్న మాట. విమర్శకునికి చేతి పరిజ్ఞానంగా తెలిసి ఉండాలి, "కవుల జీవిత సంగ్రహం, రసజ్ఞాచిత్య-పాత్ర పోషణా విధానం-విమర్శకునికి తుల్యంగా తెలిసి ఉండాలి"

"విమర్శ అంటే ఆడిపోసుకోడమనే భావం. ఈ వాదు ఎక్కువైంది. సద్భావయుతమైన విమర్శలో ప్రశంస ఎప్పుడూ ఉంటుంది ఒక కవినో రచయితనో విమర్శించేప్పుడు ఈ సంగతిని గుర్తుంచుకోవాలి"

శ్రీ శేషభరపు రామకోటిశాస్త్రి ఇట్లా చెప్పారు "కావ్యంలో కవిత్వం ఉంటుంది కానీ, కవిత్వంలో కావ్యం ఉండదు. కథా సంబంధిగా కవిత్వం జడపడమే కావ్యం చేసిన పయోగిత్వం, సంధ్యావితయిమైన లయాన్వితమైన సుశబ్దముల ద్వారా వ్యక్తీకరించే ప్రతిభ కవిత్వం అవుతుంది కథా సూత్రంతో సంబంధము పెటుకోక, ఏదో ఒక్క అంశాన్ని ప్రాతిపదికగా సంపుటీకరించే ఖండ కావ్యం,"

శ్రీ పి. ఎస్, ఆర్ అప్పారావు ఇట్లా అన్నారు "సంస్కృతంలో ఏకాంకికలో లేనపడం పొరపాటు అయితే అధునిక ఏకాంకికలు పాశ్చాత్య సాహిత్యం మరియు సంస్కృతి పాటకాలలో సమన్వయం లేనపడం కూడా పొరపాటు అయితే ఆపాటి సమాజస్థితులు ఈనాడు మనకు లేవియవు. కనుక సంస్కృత పాటికల లక్ష్యాలతో పాటు మనకు పరిగ్రహార్థం కావడం లేదు"

శ్రీ గోరాశాస్త్రి ఇట్లా చెప్పారు "తెలుగులో ఈనాడు వస్తున్న కథలన్నీ దాదాపు ఒకే ఒక ఫార్ములో ఉంటున్నవి ప్రేమ ఆశలితిప్పితే మరో ఇతివృత్తం ఈనాటి కథారచయితలకు కనిపించడం లేదు. సమకాలీన కథారచయితలకు భావదారిద్ర్యం దాపురించడం విచారపడవలసిన సంగతి"

ఆదివారం జరిగిన శ్రీ కుసుంగంటి సీతారామయ్య సభ్యత సభలో బొంబాయి ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీ వి. రామలింగస్వామి, బొంబాయి నగర పాలక సంఘం డెప్యూటీ కమిషనరు శ్రీ సోమంచి యజ్ఞన్నకూడా పాల్గొన్నారు బొంబాయి ఆంధ్ర మహాసభ కృషినీ, ఆ కృషిలో ఎదురొక్కవలసివచ్చిన చిక్కులనూ శ్రీ కర్మ వివరించారు నిరాడంబరంగా పంగతి పందర్భాలను పట్టవచించే అలవాటునుఆంధ్రులుఅలవరచుకోవాలని శ్రీ సోమంచి యజ్ఞన్న అన్నారు ఇతర భాషావర్గంలో కూడా సంఘర్షణలున్నవి అయితే సంఘటనల ఆంతరింపజేసే మేరకు అవి పెంపొందలేదని వివరించారు.

మొదటిరోజు కార్యక్రమాలలో శ్రీ డి. రాజేశ్వరరావు రచించిన 'భక్త రామదాసు' నాటకాన్ని కేంద్ర రైల్వే సంస్థేను కేంద్రం ప్రదర్శించింది శ్రీ హెచ్. పి. సుందరం మాస్టర్ చేశారు శ్రీ బి. కృష్ణంరాజు ఏకపాత్రాభినయం చేశారు.

రెండవరోజు కార్యక్రమంలో శ్రీ పోతుకూచి సాంబశివరావు రచించిన 'ఏడు సున్నాలు' నాటికను ఆదాయపు పన్ను వసూలుశాఖ ఉద్యోగుల కళ నాటక బృందం ప్రదర్శించారు. సమారీరను, సమారీ కిశాంబి రాజసమారీ నృత్యించారు.

పాక్ సైన్యాల సంఖ్యా బలం

తెలపడానికి నూతన నిరాకరణ

ఢాక్కా, డిశంబరు 28: పాకిస్తాన్ రక్షణ దళాల బలం చెప్పడానికి ఈ దేశప్రధాని శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ నిరాకరించారు. పాకిస్తాన్ రక్షణ బలాలలో తూర్పుపాకిస్తాన్‌కుగల ప్రాతినిధ్యాన్ని తెలిసికోనేందుకు జాతీయ కావస సభలో శ్రీ అబ్దుల్ హుస్సేన్ అఖండి ఎన్నో ప్రశ్నలు వేశారు. కాని ప్రజాక్షేమం దృష్ట్యా ఈ వివరాలు చెప్పరాదని శ్రీ నూన్ అన్నారు రెండు ప్రాంతాలలోని వారికి సమాన అవకాశాలే ఇస్తామని తూర్పు పాకిస్తాన్‌కు చెందిన వారిని తీసికోనేందుకు వీలుగా ప్రత్యేక ప్రమాణాల నిర్ణయించారనీ ఆయన తెలిపారు.

అనధికారసంస్థల అభివృద్ధికి ప్రోత్సాహం

కలకత్తా, డిశంబరు 28: దేశంలోని అనధికారసంస్థల అభివృద్ధికి ప్రోత్సాహకరంగా ఉండేటట్లు, ప్రభుత్వం, తన విధానాలను రూపొందించాలని, 14 వ భారత వరోజనవిద్యా సమావేశం కోరింది వివిధ ప్రాంతాలనుంచి దాదాపు 60 మంది ప్రతినిధులు, యీ సమావేశానికి వచ్చారు.

సమాజ అభివృద్ధి కార్యక్రమాలలో, జనసామాన్యం, పచ్చిగాలను, బుద్ధి కుశలతోను పాల్గొనేటట్లు, ప్రభుత్వం యీ సంస్థలను అభివృద్ధి పరచాలని కూడా యీ సమావేశం తీర్మానించింది

ప్రాగ్జ్యోతిషపూర్ కాంగ్రెస్ ఏర్పాట్లు

గౌహతి, డిశంబరు 28 ప్రాగ్జ్యోతిషపూర్ లో జరుగనున్న 68 వ కాంగ్రెస్ సమావేశానికి, 400 పాయింటుగల ఒక పెండాల్ ఏర్పాటుచేయనున్నారు. ఈ పెండాల్ కు ముఖ్యమంత్రి శ్రీ బిష్ణురాం మేధీ యిచ్చారు ప్రారంభించారు

జనవరి 8 నుంచి, తంతి తపాలా కేంద్రం పని ప్రారంభిస్తుంది.

కర్బనం రసాయన గుణాల అవగాహన

[1 వ పుట తరువాయి]

పాశ్చాత్యదేశాలకు గలభేదం. ఈ అభివృద్ధిలేనిదే శాస్త్రవిద్య బోధించి ప్రయోజనంలేదు ఏ భాషలో బోధించాలి అన్నదికూడా సమస్యే. "సాధారణవిద్య" అనేది కూడా ఏమిటో స్పష్టమైన నిర్వచనం అవసరం అయితే విదేశాలలో దీనిని ఎలా అమలు పరుస్తున్నారో అలాగే మనం కూడా అమలు చేయడం అన్నది అసంభవమని పరిశీలనద్వారా తేలింది పదార్థ విజ్ఞాన శాస్త్రం ప్రత్యేకించి రసాయనశాస్త్రం గురించి కాలంగా ముక్కలు చెప్పడం "సాధారణవిద్య"కు పరిపోషక నిర్వచనం కాబోదు. శాస్త్రవిషయాలలో సాధారణవిద్యను పక్కకు తొలగించడం ప్రముఖ విద్యాపీఠాలు చేయవలసిన పని విశ్వవిద్యాలయాలు నేడు అత్యవసరంగా కోరుకుంటున్నది ఇది"

అభివృద్ధికృషిలో శాస్త్రజ్ఞుని పాత్ర

పథకాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇలా అన్నారు.

"శాస్త్రజ్ఞుని కర్తవ్యం దేశాభివృద్ధి మార్గమే గాదు ప్రపంచమంతా పరిశోధిస్తుంది కనుక కనిపెడుతున్నారు మన శాస్త్రజ్ఞులు దేశం సాంకేతికంగా పురోగమించడానికి కృషి చేస్తున్నారు. శాస్త్రీయ రంగంలో మన దేశం త్వరితగతిని పురోగమిస్తున్నది అప్పుడే ప్రముఖ సామాజిక ఆర్థిక మంచి మన ప్రాచీన ఔన్నత్యం తిరిగి పొందాలంటే మన విజ్ఞానం ప్రపంచాన్నే ఉదరించేదిగా పుండాలి శ్రీ సి. రామన్ వంటి ప్రముఖ శాస్త్రజ్ఞులు ఉండగా మనకు ఇది అసాధ్యం కాలేదు. ఆర్థిక, శాస్త్రీయ రంగాలలో కొంతి మనకు బడివున్నా, నైతికంగా మాత్రం మనదే అగ్రస్థానం. నైతిక ప్రజలు చెప్పకోదగిన అభివృద్ధి సాధించారు. ఈ రెండు దేశాల ప్రజల సహకార కృషిద్వారా ఎంతయినా అభివృద్ధి సాధించవచ్చు"

శాస్త్రవిజ్ఞానం గుమాస్తా గిరికా!

ప్రస్తుతంవున్న విద్యావిధానం పూర్తిగా నిరుపయోగమని చెందుకు వీలు లేదు. ఏటా వేలాది శాస్త్ర పట్టభద్రులను విశ్వవిద్యాలయాలు తయారు చేస్తున్నాయి కొద్దిమంది ప్రతిభగల ఆచార్యులు ఇంతకంటు ఒక ఒక "రామన్"వున్నారు పరిశోధనాలయాలకు పెటిన డబ్బంతా వృథాయే మనకోవాలి శాస్త్రవిషయాలు తెలుసుకున్న పట్టభద్రులు మహాలాల కార్యాలయాలలో పనిచేస్తున్నారు. కార్యదర్శులుగాను, సాధారణ సిబ్బందిగాను తయారవుతున్నారు కనుక విశ్వవిద్యాలయాలు ప్రచురించిన శాస్త్రవిజ్ఞానం మనం సరిగా వినియోగించుకోలేదని స్పష్టమవుతున్నది. శ్రీ రామన్‌వంటి వారికి ఈ శాస్త్రజ్ఞులను తయారుచేసే బాధ్యత ఎందుకు వదలకూడదు? ఆయన ద్వారానే డబ్బు ఖర్చుచేస్తే చక్కని ఫలితాలు చేకూరగలవేమో! పాంతికంగా దేశాన్ని అభివృద్ధి చేయడానికి వీలుగా శాస్త్రజ్ఞులు తమ అర్హతలు సంపాదించలేకపోతున్నారు విశ్వవిద్యాలయాలు పరిశోధనా కార్యకలాపాలు సాగా జరిపించాలి వ్యవసాయదారులు, శాస్త్రజ్ఞులు, విశ్వవిద్యాలయాలు, కలసికట్టుగా కృషిచేస్తే 80 ఏండ్లలో మనదేశం అత్యంత ప్రముఖ స్థానం ఆక్రమించగలదు."

శ్రీ యస్. రామచంద్రరావు వందన మర్పించారు

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కొత్తపద్ధతిలో ఎన్నిక

లక్నో, డిశంబరు 28: ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘం, కార్యకర్తల ఎన్నికకు కొత్త విధానాన్ని అవలంబించింది మూడూలాగా జరిగే ఎన్నికలకుబదులు, యీ కార్యకర్తలను నియమించడానికి, దేశీయాంగ మంత్రి పండిత పంత్, రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానందగార్లకు అధికారం యిచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, తదితర కార్యకర్తలు ఎన్నిక పారదర్శంగా జరగాలంటూ, పండిత పంత్, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ప్రభృతులు చేసినవిజ్ఞప్తిని, ప్రదేశ్ కాంగ్రెస్ యీవిధంగా నిర్ణయించింది

సెప్టెంబరులో ప్రకటించిన ధరలకు బియ్యం కొనాలి

రాష్ట్రమిల్లు యజమానుల వినతి

విజయవాడ, డిశంబరు 26: కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలలో మిల్లు యజమానులద్వారా లక్ష టన్నులకు పైబడి నిల్వ ఉన్న బియ్యాన్ని గత సెప్టెంబరులో ప్రకటించిన ధరలకు ప్రభుత్వం కొనాలనీ, అంతకంటె తక్కువ ధరలనిప్పుడు ప్రకటించి పట్టయితే, మిల్లు యజమానుల నష్టపడవలసి వస్తుందనీ, రాష్ట్ర మిల్లు యజమానుల సంఘం 24 వ తేదీన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డికి విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం మంత్రికి సమర్పించిన విజ్ఞప్తిపత్రంలో ఇలా వుంది: "కేంద్ర ప్రభుత్వం నియమించిన ధాన్యం ధరల విచారణ సంఘం ఆగస్టు మాసంలో ఇక్కడికి వచ్చినప్పుడు మా సాధకబాధకాలను వారికి వివరించాం. ధాన్యం, కనిష్ఠగరిష్ఠ ధరలనుసంబంధమూసంలో వే ప్రభుత్వం నిర్ణయించటం అవసరమని వారికి విజ్ఞప్తి చేశాం. మేము చెప్పిన విషయాలు వన్నింటినీ వారు శ్రద్ధగావిని తగినవిధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేయగలమని హామీ ఇచ్చారు

"ఆహార ధాన్యాల ధరల విషయంలో ప్రభుత్వం అవసరంపై దలచిన విధానమేదో కనీసం రెండువేలు ముందుగా వెల్లడించాలనీ, లేకపోతే మిల్లు యజమానులు దెబ్బ తినవలసి వస్తుందనీ అక్టోబరు మాసంలో ఒకసారి మనవిచేశాం కేంద్ర సుంత్రులకూ, తదితర అధికారులకూ కూడా తన విషయంలో అనేక సార్లు విజ్ఞప్తులు చేశాం"

"భారత ప్రభుత్వం ఇంతవరకూ కొత్త ఆహార విధానాన్ని ప్రకటించనందున, ఇప్పటి విధానమంతా మార్పులు లేకుండా ఉండవచ్చని భావిస్తున్నారు. రైతులు కొత్తధాన్యాన్ని ప్రతిసంవత్సరం డిసెంబరు మాసాంతంలోగా అమ్మివేస్తారు ఈ సంవత్సరం మిల్లుయజమానులు, సెప్టెంబరుమాసంలో ప్రభుత్వం ప్రకటించిన ధరలకు ధాన్యం కొన్నారు. రైతులు తమవాడు ఆ ధరలకంటే తక్కువ ధరలకు ధాన్యం అమ్మారు. అందువల్ల ప్రభుత్వం ఇప్పుడు మిల్లుయజమానులవద్ద నిల్వఉన్న బియ్యాన్ని అప్పటిధరలకే కొనవలసి ఉంటుంది. ఈ విషయాల వన్నింటినీ కేంద్ర ఆహారమంత్రికి తెలుపవ్యారా విన్నవించుకున్నాం"

"విజయవాడలోని ఆహారశాఖ సంయుక్త డైరెక్టరు విన్న అక్కడ్లిష్టమనుకున్న రు. 17 చొప్పున ధరఖరారుచేయవలసిందని కోరారు. వీరు ఇప్పుడు ఈ ధరకు అడగటం కూడ చాలా తక్కువ్యాన్ని కలిగించింది సెప్టెంబరులో నిర్ణయించిన ధరలప్రకారం ఈ బియ్యాన్ని మనుగుగురు 18½ చొరవధరా చెయ్యవచ్చును"

"ప్రభుత్వం లోగడ అనుసరించిన ఆహారవిధానాన్ని మార్చుకుని, బియ్యానికి ఇప్పుడు తక్కువ ధరలు నిర్ణయించినట్లయితే, మిల్లుయజమానులు చాలా నష్టపోవలసివస్తుంది రైతులకు కూడా తగిన ప్రతిఫలం లభించదు. అందువల్ల ప్రభుత్వం ముందు మిల్లుయజమానులవద్ద నిల్వఉన్న నిల్వలను సెప్టెంబరులో నిర్ణయించిన ధరలకు కొని, ఆతరువాత కావాలంటే కొత్తధరలను ప్రకటించవచ్చు ఈ సందర్భంలో అవసరమైన సత్వర చర్యలు తీసుకుని మిల్లుయజమానులకూ, రైతులకూ తోడ్పడవలసిందని కోరుకున్నాం"

"కొనుగోలుదార్లు కనిపించడంలేదు"

భీమవరం, డిసెంబరు 25 ఈనాడు భీమవరంలో ధాన్యం వాణిజ్యం మందకొడిగా ఉన్నది. పచ్చిబియ్యం, ఉప్పుడుబియ్యం ధరలు తగ్గేట్టున్నవి కొనేవారెవరూ కనిపించడం లేదనవచ్చు. మిల్లుల యజమానులే ధాన్యం కొనాలి వాళ్ళు గిట్టుబాటు ధర ఇవ్వజాలటంలేదు ఈనాడు ధరవరల వివరాలు పచ్చిబియ్యాం (164పౌన్లు-గోతంలో):

బసంగి - రు 88 50; అక్కుళ్ళు రు 84, పాత బి అక్కుళ్ళు రు 88-50, కృష్ణకాటుకలు రు 44; సన్నకృష్ణకాటుకలు - రు 45; కిచిర సాంబాలు - రు 45 50; బంగారు తీగెలు రు 48,

ఉప్పుడుబియ్యం - అక్కుళ్ళు - రు 88, బసంగి - టి 85-50.

ధాన్యం 166పౌ గోతంలో:

బసంగి - రు 21; అక్కుళ్ళు రు 21-25 కృష్ణకాటుకలు రు 28, సన్న కృష్ణకాటుకలు రు 24; పౌనికంగా పచ్చిబియ్యం కొత్తది అక్కుళ్ళు రు 88; పాతది అక్కుళ్ళు రు 88; కొత్తది సన్న కృష్ణకాటుకలు రు 86, పాతది రు 42

అక్కుళ్లు బియ్యం మణుగు రూ 17

తాడేపల్లిగూడెం డిశంబరు 26 — భారత ప్రభుత్వ ప్రతినిధులు కృష్ణా ఉభయగోదావరిజిల్లాలలో రెండు రైల్వేమణుగుల బియ్యము బస్తా రూ 84-84 గరిష్ఠ ధరకు (కొత్త గోతం సంచితోసహా) ధాన్యసేకరణ మళ్ళీ ప్రారంభింప నున్నారు.

అక్కుళ్ళు పాతబియ్యంగాని కొత్తదంటు నర్తుకుగాని బస్తా రూ 34-50 చొప్పున రైల్వేస్టేషనులో అందజేసే మరఖర్చుతో బియ్యం మరల వ్యాపారస్థులనుంచి పరుసున కొనవలసి కేంద్ర ప్రభుత్వం ఉత్తరవు తమకు అందినదని భారత ఆహారమంత్రిత్వశాఖ అని పెంటు డైరెక్టరు శ్రీ కృష్ణస్వామి చెప్పారు.

ఈ గరిష్ఠ ధరలు కొంతకాలకు అకాలదయోగ్యంగా నే ఉన్నట్లు డ్యాక్షు చేయగా తెలుస్తోంది ప్రస్తుతం మార్కెటులో బియ్యం ధరలు యీ విధంగా ఉన్నాయి అక్కుళ్ళు పాత పచ్చిబియ్యం రూ 38-50 కొత్తబియ్యం రూ 88-75 ఉప్పుడు బియ్యం రూ 84-50 అక్కుళ్ళు కొత్తపంట కందకొనుల బస్తా రూ 20 నుంచి రూ 21-25 అక్కడక్కడ ధరలు ఉన్నాయి.

మురికివీటుల బాగుసేత

(1 వ పుట తరువాయి)

దానికి ఆయ్యే ఖర్చులో కాలంగోవంకు సహాయంగా ఇవ్వాలనిభారతప్రభుత్వం నిర్ణయించింది. మూడులక్షలూ, అంతకుమించిన జనాభాగల పట్టణాలలోనే హైదరాబాదు నగరం ఒక్కటే తప్పదనీ, యూపీలూ, అంతకు మించిన జనాభాగల పట్టణా అన్నింటికీ ఈ సౌకర్యాన్ని వర్తింప చేయడం అవసరమనీ భారతీ ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఎట్లాయితేనేం విజయవాడ, గుంటూరు, చీరాలలో మురికి వీటులను బాగుచేయించడానికి ఆయ్యే ఖర్చులో కాలంగోవంకు సహాయంగా ఇవ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

అభివృద్ధి పథకాలను అమలుజరిపే సందర్భంలో స్థానికసంస్థ లన్నింటికీ ధనసహాయం మిచ్చేందుకు ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన ప్రతిపాదనను మండలి కార్యవర్గం తర్పించింది, పురపాలక సంఘాలకు ప్రత్యేకంగా ఒక ఆర్థిక సహాయసంస్థను లేక అటువంటి మరో సంస్థను ఏర్పాటుచేస్తే బాగుంటుందని పురపాలక సంఘాధ్యక్షుల సంఘం కి కార్యవర్గం సూచించింది.

15 లేదా జనాభా గల పట్టణాలలో పాలు పుట్టుకు 800 మంచి అద్దె వచ్చే భవనాలపై పన్ను విధించి, తద్వారా పురపాలక సంఘాల ఉమ్మడి నిధిని ఏర్పాటుచేసే వ్యవహారంలో తుది నిర్ణయం జరిగే వరకూ పురపాలక సంఘాల ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటు సమస్యను వాయిదా వేయాలని నిర్ణయించారు; ఇందుకు సంబంధించినబిల్లు ఇప్పుడు ప్రత్యేక సంఘం పరిశీలనలో ఉన్నది.

ఈబిల్లు ప్రకారం ఎంత పన్ను విధిస్తారో తెలియ చేయవలసినదిగా కోరారు మరి సమావేశంలో నిర్ణయం చేశారు పాలపరి అద్దెపైకాక, సమాంతరపన్ను విధిస్తారు

ఫ్యాక్టరీలలో యంత్రాశక్తిగల కార్మికులు పదానికి కనీసం వ్యక్తి ఇస్తే బాగుంటుందని సూచించారు. పురపాలక సంఘాలు అట్లా అనుమతులు ఇస్తున్నవి

ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి కార్యాలయానికి హైదరాబాదులో ఒక భవనాన్ని కట్టించాలని నిర్ణయించారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో అమలులో ఉన్న పురపాలక సంఘాల చట్టాలను సమన్వయం చేసే సమస్యను భీబజరిలో జరిగే మండలి సర్వసభ్యసమావేశంలో పరిశీలిస్తార